ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 25, జనవరి 2023 | 16 పేజీలు

## ఘనంగా ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం, ప్రభాతవార్త
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం ఖమ్మం చేరుకున్న ఆయనకు వందలాది మంది యువకులు బాణాసంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

2లో...

## కార్యదర్శి పేరుతో..
# కక్ష్ర పెత్తనం

2 లో..

- భద్రాద్రిలో బరితెగిస్తున్న షాడోలు
- కార్యదర్శి పేరుతో పేదలపై జులుం
- చిరు వ్యాపారులపైనా ప్రతాపం
- ఆగడాలను అదుపుచేయాలంటున్న బాధితులు



**భద్రాచలం,ప్రభాతవార్త :** భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పనితీరుపై నిత్యం వివాదాస్పదమైన ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. గ్రామపంచాయతీకి పాలకవర్గం లేకపోవడం, ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో కార్యదర్శి, సిబ్బంది విధులు నిర్వహిస్తుండడంతో ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలతో పాటు పేదలపై దాడులకు పూనుకోవడం, సంపన్న వర్గాలకు కొమ్ము కాయడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఈ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఉండడం, ఆయన జిల్లా పాలన పరమైన పనుల్లో బిజీగా ఉండడం వలన పంచాయతీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమయం దొరకడం లేదని, దీనినే అదునుగా తీసుకున్న స్థానిక కార్యదర్శి ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటి పన్ను వసూళ్ళ నుండి అభివృద్ధి పనుల నిర్మాణాలు, పెన్షన్‌ల మంజూరు, గృహ యజమానుల పేర్లు మార్పు, వంటి వాటిల్లో అంతులేని అవినీతి జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## మణుగూరు ఓసీ పరిహారం పంపిణీపై..
# సిబిసిఐడి దర్యాప్తు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణలో భూ నిర్వాసితులకు అందించిన పరిహారంలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సిబిసిఐడి దర్యాప్తు ప్రారంభించింది. మణుగూరు ఓసీ ఏర్పాటుకు గాను తొలి విడత 609 ఎకరాల భూ సేకరణలో నిర్వాసితులకు గుర్తించి 2007లో సింగరేణి కాలరీస్ సంస్థ పరిహారం విడుదల చేసింది. ఇందుకు గాను భూ సేకరణ బాధ్యతలు చేపట్టిన రైల్వేస్ ఐపిటి ఖమ్మం కార్యాలయం

2 లో..



## పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



9లో...



2లో...

## పొంగులేటి గెలుస్తాడన్నందుకు
# ఆటోవాలాపై దాడి

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

## అవినీతికి అందలం



2 లో..



16లో...

## పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ వినీత్

# కార్యదర్శి కర్ర పెత్తనం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇంతేకాకుండా కార్యదర్శి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినా, అందులో వాస్త అవాస్తవాలను పరిశీలించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా కొంతమంది తాత్కాలిక ఉద్యోగుల పర్యవేక్షించమని ఆదేశించి వారి చెప్పినదే వేదంగా భావించి చర్యలకు పూనుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. భద్రాచలం గ్రామపంచాయతీలో కార్యదర్శి తన సిబ్బందితో కొంతమందిని షాడో కార్యదర్శులుగా నియమించుకుని పాలన కొనసాగిస్తున్నారనే .. ఈ షాడోల ఆగడాలకు అమాయకులు బలవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-పేదలపై దాడులు .. ధనికులకు గ్రీన్ కార్పెట్లు**

ఈ భద్రాచలం పంచాయతీలో పేదవాళ్ళు బ్రతుకు దెరువు కోసం ఎక్కడన్న రోడ్డు శివారుల్లో చిన్న బడ్డీ పెట్టుకున్నా .. చిన్న గుడారం వేసుకున్నా ఆఘమేఘాల మీద కార్యదర్శి ప్రత్యేక సిబ్బంది ఎటువంటి సమాచారం లేకుండా పేదవారిపై దాడి చేస్తూ హుటాహుటిన వాటిని పంచాయతీ కార్యాలయానికి తరలించి బతుకు దెరువుతో ఆడుకుంటున్నారు. అదే ధనికులు ఏజెన్సీ చట్టాల నిబంధనలకు విరుద్ధంగా 3 నుండి 5 అంతస్తుల వరకు కార్పొరేట్ స్థాయి వ్యాపార భవనాలు ఎటువంటి అనుమతి లేకుండా రోడ్లను ఆక్రమించి నిర్మిస్తున్నా అటువైపు కన్నెత్తి చూడరంటే దీని వెనుక ఏ స్థాయిలో రహస్య ఒప్పందాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. భద్రాచలంలోని ఎంపీ కాలనీలో ఒక దివ్యాంగురాలు గత 15 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తుంది. ఇట్టి ఇంటికి ముందు భాగంలో తన స్థలంలో ప్రహరీ నిర్మించుచుండగా ఆ ఏరియాలో శానిటరీ విభాగంలో మేస్త్రీగా పనిచేస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి భర్త ఇంటి వద్ద లేని సమయంలో ఆమెపై దౌర్జన్యానికి దిగుతూ నిర్మాణంలో ఉన్న ప్రహరీని కూల్చి వేశాడు. ఇదేంటని ప్రశ్నించిన బంధువులను సైతం నేను పంచాయతీ సిబ్బందిని .. మేం చెప్పిందే వేదం .. మేం చేసిందే చట్టం .. మీ దిక్కున్న చోట చెప్పుకోండి .. నేను కరుణించనిదే ఇక్కడ ఒక్క ఇటుక కూడా పెట్టనివ్వనని పరుష పదజాలంతో మాట్లాడటం పంచాయతీ సిబ్బంది పనితీరుకు నిదర్శనం. పట్టణంలో ఏదైనా పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినా, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై ఏదైనా నిర్మాణం చేపట్టినా, అట్టి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని నోటీసులు జారీ చేసి, అటు పిమ్మట నిర్మాణ యజమానులు స్పందించని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కానీ భద్రాచలం కార్యదర్శి పద్ధతే వేరు. ఎటువంటి ముందస్తు సమాచారం కానీ .. నోటీసు కానీ .. ఇవ్వకుండా నేరుగా మహిళలపై దౌర్జన్యం చేస్తూ దివ్యాంగులు అని కూడా చూడకుండా రోజువారీ కూలీ చేసుకునే వారిపై ఇంత అమానుషంగా తన సిబ్బందితో దాడులు చేసి కూల్చి వేయించడం దారుణమైన చర్య అని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇట్టి చర్యకు పూనుకున్న పంచాయతీ అధికారి, సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తమకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆ దివ్యాంగురాలు వేడుకుంటుంది. పంచాయతీ లక్షలాది నిధులతో నిర్మించిన పార్కింగ్ ప్రదేశం ఆక్రమించుకుని ఒక కార్పొరేట్ షాపింగ్‌మాల్, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకుని, ఆ ప్రదేశం మొత్తాన్ని తన వ్యాపార లావా దేవీలకు వాహనాల పార్కింగ్‌గా మార్చుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్నా .. అటువైపు కన్నెత్తి చూడని కార్యదర్శి .. కూలి పనిచేసుకుంటూ .. జీవనం సాగిస్తున్న వృద్ధ దివ్యాంగురాలిపై దాడులకు పూనుకుంటూ రూపాయి .. రూపాయి కూడబెట్టి గోడ నిర్మించుకుంటున్న దశలో ఎటువంటి సమాచారం లేకుండా నిర్ధాక్షణ్యంగా కూల్చివేసిన సంఘటన చూసిన వారి మనస్సును చలించివేసింది. ఇట్టి సంఘటనలపై జిల్లా అధికారులు దృష్టి కేంద్రీకరించి వృద్ధ దివ్యాంగురాలికి న్యాయం చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఈ చర్యకు పూనుకున్న తాత్కాలిక ఉద్యోగిని తక్షణమే విధులు నుండి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఘనంగా ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముఖ్య అతిధిగా హాజరు కాగా, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నలుమూలల నుంచి రవిచంద్ర బంధు మిత్రులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్, ఎంపీ రవిచంద్రలు కేక్‌లు కట్ చేశారు. ఎంపీ వద్దిరాజుకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ ఖమ్మం నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు శాఖమూరి రమేష్, గుండ్లపల్లి శేషగిరిరావు,జల్లెల శ్రీనివాస్ యాదవ్, మున్నూరు కాపు ప్రముఖులు పారా నాగేశ్వరరావు, ఆకుల గాంధీ, పొదిల రవికుమార్, శెట్టి రంగారావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పడితులు ఆశీస్సులు అందజేశారు.

# మణుగూరు ఓసీ పరిహారం పంపిణీపై సిబిసిఐడి దర్యాప్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

సిబ్బందితోపాటు మణుగూరు రెవెన్యూ కార్యాలయ సిబ్బందిలో కొందరూ చేతివాటం ప్రదర్శించి అనర్హులకు పరిహారం పంపిణీ చేసినట్లుగా తొలుత పోలీసు శాఖ ఫిర్యాదు అందుకుంది. రైల్వేస్ ఐపిటి విభాగంలోని సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు, డిటి రవికిషోర్‌లు అవినీతికి పాల్పడినట్లుగా 2014లో అప్పటి ఆర్డీవో అరుణ ఖమ్మం-2 టౌన్ పోలీసు స్టేషన్లలో రాతపూర్వక ఫిర్యాదును ఆధారాలతో అందించారు. విచారణ చేపట్టిన పోలీసులు సదరు కేసును 2016లో సిబిసిఐడికి బదిలీ చేశారు. సుదీర్ఘకాలంగా విచారణ జరుగుతున్న మణుగూరు ఓసీ భూ నిర్వాసితుల పంపిణీ వ్యవహారంపై తాజాగా సిబిసిఐడి అధికారుల బృంధం సీఐ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరులో పర్యటించింది. రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో భూ నిర్వాసితులను గుర్తించడంతోపాటు వారికి అందిన పరిహారపు వివరాలు, ఇప్పటి వరకు పరిహారం అందని బాధితుల వివరాలు ఈ విచారణలో సేకరించినట్లుగా తెలిసింది. ఖమ్మం ఇల్లందు లింక్‌రోడ్డు ఏర్పాటులోనూ ఆర్అండ్‌బి అధికారులు భూ సేకరణలో నిర్వాసితులకు అందించిన పరిహారంపై కూడా పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రెండు కేసులను సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి విలేకరులకు తెలిపారు. మణుగూరు ఓసీ భూ సేకరణ ప్రారంభమైననాటి నుండి మణుగూరు రెవెన్యూ అధికారులు, రైల్వేస్ ఐపిటి ఖమ్మం వారు నిర్వాసితుల గుర్తింపులో పలు అవకతవకలకు పాల్పడినట్లు పలు ఆరోపణలు రావడంతోపాటు అనేక మార్లు నిర్వాసిత రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూడా ధర్నాలు నిర్వహించారు. పరిహారం అందడం ఆలస్యం కావడంతోపాటు పట్టా భూములు, ప్రభుత్వ భూముల గుర్తింపులో అధికారుల అలసత్వానికి ఓ రైతు విసిగివేసారిపోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కూడా చోటు చేసుకోవడం గమనార్హం. ఓసీ ప్రారంభమై దశాబ్ధకాలం పూర్తయినప్పటికీ ఇప్పటికీ పైసా కూడా అందని రైతులు 100కు పైగా ఉన్నారని నిర్వాసిత రైతులు తెలుపుతున్నారు. సిబిసిఐడి దర్యాప్తు కేవలం ఆ నాడు జరిగిన రూ.1.20 కోట్ల పరిహారానికి సంబంధించిందే కావడంతో మొత్తం పరిహారంపై దర్యాప్తు జరిపితే రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉందని పలువురు రైతులు వాపోతున్నారు.

# పొంగులేటి గెలుస్తాడన్నందుకు ఆటోవాలాపై దాడి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త



ఓ టీవీ చానల్ వాళ్లు నిర్వహించిన సర్వేలో పాల్గొన్నందుకు ఆటోవాలాపై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటన మంగళవారం ఖమ్మంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం సమీపంలోని వైఎస్సార్ కాలనీలో నివాసముంటున్న తేలూరి రామకృష్ణ ఖమ్మం టౌన్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఓ టీవీ ఛానల్ వారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గెలుస్తాడా అని ప్రశ్నించారు. ఇందుకు ఆటోవాలా రామకృష్ణ పొంగులేటి గెలుస్తాడని చెప్పాడు. దీంతో ఆగ్రహం చెందిన కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు తన ఇంటికొచ్చి నువ్వు ఆటో నడుపుకోకుండా రాజకీయాలు చేస్తావా అంటూ దాడి చేసి కొట్టారని వాపోయాడు. అంతేకాకుండా ఆటోను కూడా ధ్వంసం చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

# అవినీతికి అందలం

**(మొదటి పేజీ తరువాయి..)**

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, జనవరి 24: మణుగూరు మున్సిపాలిటీ పేరు చెబితేనే జిల్లా అధికారులు అమ్మో..? అనే పరిస్థితికి పరిణామాలు దారి తీస్తున్నాయి. కమిషనర్ కుర్చీ కోసం పాకులాడే అధికారుల పోటీ ఎక్కువై కమిషనర్‌గా చేరాలనుకున్న ప్రతి ఒక్కరు సిడిఎంఏ కార్యాలయంలోని అధికారుల అవినీతిని ఆయుధంగా ఉపయోగించుకుని అడ్డదారిలో మణుగూరుకు పోస్టింగ్‌పై వస్తూ ప్రభుత్వ విధానాలకు తూట్లు పొడుస్తున్నారు. ఒక అధికారి అవినీతి ఆరోపణలతో విధుల నుంచి సస్పెండ్ చేయబడితే తిరిగి అదే ప్రాంతంలో ఉన్నతాధికారిగా ప్రమోషన్లు ఇచ్చి కుర్చీ కట్టబెట్టడం సిడిఎంఏ శాఖకు మాత్రమే సాధ్యమవుతుందని మణుగూరు మున్సిపాలిటీ అధికారుల బదిలీ తీరు స్పష్టం చేస్తుంది. నచ్చిన అధికారిని తెచ్చుకోవడం కోసం ఔట్ సోర్సింగ్ సిబ్బంది లక్షల రూపాయలు సిడిఎంఏ కార్యాలయంలో లంచాలు పెట్టడానికి ఏ మాత్రం వెనకాడకపోవడం ఇక్కడ జరుగుతున్న అవినీతికి అద్దం పడుతోంది. తాజాగా మణుగూరు మున్సిపాలిటీలో ఉన్నతాధికారిగా రెండు నెలల క్రితం విధుల్లో చేరిన ఓ వ్యక్తి గతంలో బిల్ కలెక్టర్‌గా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించిన ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం తిరిగి మూడేళ్లు గడవక ముందే ఇదే మణుగూరు మున్సిపాలిటీలో ఉన్నతాధికారిగా బదిలీపై రావడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్ల మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన ఈ అవినీతి అధికారి అక్కడ సెలవు పెట్టి సిడిఎంఏ కార్యాలయంలో తనకు ఉన్న అడ్డదారి ఉపయోగించుకుని మణుగూరుకు డిప్యూటేషన్‌పై ఉన్నతాధికారిగా రావడం, వెంట వెంటనే విధుల్లో చేరడంపై అనేక ఆరోపణలు వెలువడుతున్నాయి. మరిపెడ బంగ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి సదరు అధికారిని రిలీవ్ చేయవద్దంటూ ఆ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సిడిఎంఏకు లేఖ రాసినప్పటికీ వాటన్నింటిని తోసిరాజని మణుగూరుకు డిప్యూటేషన్‌పై రావడం అక్కడి అధికారులను కూడా ఆశ్చర్యానికి గురి చేసింది. ఇదే విషయంపై విచారణకు హాజరుకావాల్సిందిగా షోకాజ్ నోటీసులు కూడా అందినట్లు సమాచారం. మరిపెడ బంగ్లాలో పూర్తి స్థాయి కమిషనర్ లేకపోవడంతో స్థానిక ఎంపీడీవోతోనే ఇంచార్జి కమిషనర్‌గా మున్సిపాలిటీ నడుపుకుంటూ వస్తున్న జిల్లా ఉన్నతాధికారులు సీనియర్ అసిస్టెంట్ వ్యవహరించిన తీరుపై కూడా తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. మరిపెడ బంగ్లా మున్సిపాలిటీలో మేనేజర్ పోస్టు ఖాళీగా ఉండగా బాధ్యతలు స్థానికంగా స్వీకరించకుండా బదిలీపై వేరే మున్సిపాలిటీకి ఎలా వెళ్తారంటూ విచారణ చేపట్టడం గమనార్హం. మణుగూరు మున్సిపల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించే సమయంలోనూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ వద్ద నుంచి ఎన్‌ఓసీ కూడా పొందలేదని తెలియవచ్చింది. ఔట్ సోర్సింగ్ సిబ్బందిలో మణుగూరు మున్సిపాలిటీ సమిథగా మారి వినియోగదారులకు తీవ్ర కష్టాలు కొనితెచ్చిపెడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా ఉన్నతాధికారిగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్న సదరు అధికారి నేటి వరకు తాను మణుగూరులో పని చేస్తున్నట్లుగా రోజు వారి హాజరు పట్టిక కూడా ఇప్పటి వరకు మరిపెడ బంగ్లా మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి పంపించకపోవడం గమనార్హం. ఒక్క నెల జీతం ఆలస్యమైతే అతలా కుతలం అయ్యే ప్రభుత్వ అధికారులు రెండు నెలలుగా జీతంతో సంబంధం




లేకుండా మణుగూరులో విధులు నిర్వహించడంపై దృష్టి పెట్టడం పలువురు అధికారులను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అడ్డదారి ఆదాయంలో మణుగూరు మున్సిపాలిటిని మించిన కార్యాలయం మరెక్కడా లేదనడానికి ఆయన పని తీరే ప్రత్యక్ష ఉదాహరణగా పేర్కొనవచ్చునని తెలుస్తోంది. గతంలో ఇక్కడి నుండి బదిలీ అయిన ఓ అధికారిని కూడా ఔట్ సోర్సింగ్ సిబ్బంది లక్షలు ఖర్చు పెట్టి మణుగూరుకు తీసుకువచ్చేందుకు చేసిన ప్రయత్నాలు తీవ్ర దుమారం లేపాయి. కేవలం ఇప్పటి ఉన్నతాధికారిగా పని చేస్తున్న వ్యక్తి గతంలో ఇంటి పన్నుల సేకరణలో యాజమానుల పేర్లను వారికి తెలియకుండానే మార్చిన ఆగడాల మూలంగా గడిచిన నాలుగేళ్లగా మణుగూరు మున్సిపల్ వినియోగదారులుగా ఉన్న ఇంటి యాజమానులు వారసత్వపు పేరు మార్పిడికి అవకాశం లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తిరిగి మణుగూరులోనే పట్టుబట్టి ఆ అవినీతి అధికారి తిరిగి ఉన్నత పదవిలో చేరడంలో ఆంతర్యమేంటో ఉన్నతాధికారులకే తెలియాలంటున్నారు. దీనికి తోడు నిత్యం మద్యం మత్తులో తూలుతూనే విధులకు హాజరవుతున్న ఆయన సిబ్బందిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం మున్సిపల్ కార్యాలయం అనేక గొడవలకు రోజు వారి వేదికగా మారిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఈయన గారు విధుల్లో చేరిన నాటి నుండి పనిచేయడం మానేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రోజు వారిగా ఒక్కో ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇంటిని క్లబ్‌గా మార్చుకుని విందులు, చిందులతో కాలం గడుపుతున్నారని సిబ్బంది పేర్కొనడం విశేషం. ఏదిఏమైనప్పటికీ పాలకవర్గంలేని మణుగూరు మున్సిపాలిటీని అవినీతి అధికారులు కుక్కలు చించిన విస్తరిలా చేసి ఆడుకోవడంపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్సీసీడబ్ల్యూయూ-ఇఫ్టూ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందులోని 24 ఏరియాలోని మైదానంలో సింగరేణి ప్రవేటు సెక్యూరిటీ గార్డుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలి, ఆటో మోటార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్నలు మాట్లాడుతూ సిగరేని ఆస్తులు కాపాడుతున్న ప్రవేటు సెక్యూరిటీ గార్డుల కుటుంబాలకు మాత్రం మూడు పూటల భోజనం దొరకడం లేదన్నారు. డ్యూటీ సమయంలో కనీసం షెల్టర్లు లేని ప్రదేశాలలో పనిచేస్తున్నారని, పర్మినెంట్ సెక్యూరిటీ గార్డుల స్థానంలో ప్రవేటు సెక్యూరిటీ గార్డులను నియమించకొని పనిచేయిస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ కార్మికులకు సమాన పనికి సమాన



వేతనం ఇవ్వడం లేదన్నారు. కనీసం 26 మస్టర్లకు కూడా నోచుకోవడం లేదన్నారు. నెలకు కేవలం 18, 20 మస్టర్లతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రవేటు సెక్యూరిటీ గార్డులకు ఎంవీటీసీ మెడికల్ ఉచితంగా చేస్తామని చర్యల్లో అంగీకరించారని, గార్డుల వద్ద రూ.2450 తీసుకొని మెడికల్, వీటీసీకి తీసుకుంటున్నారని అసలే మస్టర్లు లేక కుటుంబాలు ఇబ్బంది పడుతుంటే కనికరం లేకుండా ఈ విధంగా సొమ్ము తీసుకోవడం అమానుషమన్నారు. అధికారులు వెంటనే సెక్యూరిటీ గార్డులకు ఉచితంగా మెడికల్, వీటీసీ చేసే సర్క్యులర్ జారీచేయాలని డిమాండ్ చేశారు.

# స్కౌట్‌లో జాతీయ స్థాయిలో మెరిసిన ఎంజెపల్లి ఆణిముత్యాలు

## రాము, దుర్గేష్‌లను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం

**కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**

ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని పాళీమర్వార్ జిల్లా రోహత్‌లో జరిగిన 18వ,జాతీయ స్థాయి స్కౌట్స్ గైడ్స్ జంబోరి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి 18మంది గైడ్స్, 6మంది స్కౌట్స్ మొత్తం 24మంది పాల్గొన్నారు.దేశంలోని అన్ని రాష్ట్రాల కెడేట్స్, 8దేశాల అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొని అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ జాతీయ జంబోరీలో కామేపల్లి



మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరికొల్లు రాము, జిందం దుర్గేష్ పాల్గొన్నారు.అన్ని కాంప్‌లలో పాల్గొన్న అనుభవం, సేవా కార్యక్రమాలలో పాల్గొనడం, నిర్వహించిన ప్రథమ, దితీయ, తృతీయ సోపాన్ అనే పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ స్థాయి జంబోరికి స్కౌట్‌ను ఎంపిక చేశారు.దీనిలో భాగంగా జనవరిలో రాజస్థాన్‌లో జరిగిన జాతీయ స్థాయి జంబోరిలో పాల్గొని పాఠశాలకు వచ్చిన వరికొల్లు రాము, జిందం దుర్గేష్‌లను, వారిని అన్ని అంశాలలో తీర్చిదిద్ది, జాతీయ స్థాయి వరకు వెళ్ళేలా చేసిన స్కౌట్ మాస్టర్ జిందం రఘుకుమార్, స్కౌట్ స్కూల్ కమిషనర్ పెనర ప్రభాకర్‌రెడ్డిలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందించారు.అదే విధంగా పాఠశాల విద్యాకమిటీ చైర్మన్,కమిటి సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# రైతుల రుణాలను ఒకే దఫా మాఫీ చేయాలి

## జాలే శ్రీను యాదవ్

**కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం వెంటనే సన్న, చిన్న కారు, మధ్య తరగతి రైతుల రుణాలను ఒకే దఫా మాఫీ చేయాలని రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం రైతుల సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతులు బతుకు మారలేదని రైతుల పక్షాన సైనికుల్లా పోరాడాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు.రాబోయే రోజుల్లో రైతు సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తామని పార్టీలు వేరైనా రైతులంతా ఒకటే నినాదంతో రైతు సమస్యల పైన దళారుల వ్యవస్థను అరికట్టే విధంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.



# పూర్ణాహుతితో ముగిసిన సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం

## సంకీర్తనతో మారుమ్రోగిన కామేపల్లి

**కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**

కామేపల్లి బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో గత 10రోజులుగా నిర్వహిస్తున్న సహస్ర హనుమాన్ చాలీసా (1008) పారాయణం సుందరకాండ మహాయజ్ఞం మంగళవారం పూర్ణాహుతితో ముగినింది. స్థానిక శివాలయంలో 108సార్లు



హనుమాన్ ఛాలీసా పారాయణం మహా భాగవత ప్రవచనం సుందరకాండ ప్రవచనం హనుమత్ వైభవంతో పాటు శివునికి పంచామృత అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్రగమకం వంటి విశేష పూజలు నిర్వహించారు.అదే విధంగా గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటూ లోక కళ్యాణం కోరుతూ సుందరకాండ యజ్ఞం భార్గవశర్మ, సాయి రామకృష్ణ, నర్సింహాశర్మ అమ్మవారి నేతృత్వంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిపారు.అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు, సంకీర్తనచార్యులు గొట్టిపర్తి శివాజి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉపన్యాసకులు తేజస్విని హనుమత్,కేశగాని వెంకటేశ్వర్లు, పోరండ్ల నెహ్రూ, పొరండ్ల నర్సింహారావు,పెరుగు సైదులు, బైరోజు శ్రీనివాసాచారి,పేరసాని సందీప్, మేకల నగేష్,కేసగాని నాగయ్య, శైలజ, భాగ్యమ్మ, నాగయ్య, పూజల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి పివీఎస్ఎన్ గుప్తా, సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్,పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ తో పాటు పలువురు అధికారులు, జర్నలిస్టులను, ప్రముఖులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రామనర్సయ్య,నాగుబండి హనుమంతరావు,పోలూరి రామచంద్రయ్య,భాగం రామారావు,మొండ్రు పుల్లయ్య,కొమ్మినేని భద్రయ్య,దీవెల రంగయ్య,మోసం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వరి గడ్డి వాము దగ్ధం

### - లక్ష రూపాయల ఆస్తి నష్టం

**కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో బుర్రి రామకృష్ణకు చెందిన వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బుర్రి రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం గం. 10.00ల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. స్థానికులు అప్రమత్తమై సత్తుపల్లి నుంచి అగ్నిమాపక వాహనం మంటలను అదుపులోకి తెచ్చారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కల్లూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసి సమీపంలో ఉన్న గ్రామాలలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని ప్రమాద కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి డివిజన్ కేంద్రం ఏర్పడినా స్థానికంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు, ప్రభుత్వం ఆలకించి, ఆలోచించి నివారణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ రేషన్ పట్టివేత

**కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని దారుక బంజర్ గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం ఉదయం టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు సివిల్ సప్లై డిటి సత్యనారాయణ తెలిపారు. చిన్నకోరుకొండి నుంచి సరిహద్దు దాటుతున్న సమయంలో సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు రూ. 52 వేలు విలువచేసే 20 క్వింటాళ్ళ బియ్యంను పట్టుకుని సివిల్ సప్లై వారికి అప్పగించగా అట్టి బియ్యాన్ని బత్తులపల్లి రేషన్ డీలర్ జంగా పద్మకు అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ అధికారితో పాటు కల్లూరు ఎస్సై బి. కొండలరావు పాల్గొన్నారు. బియ్యం తరలిస్తున్న షేక్ జానిపై సిక్స్ ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారి తెలిపారు.

## కూలీల ఆటో పల్టీ

### -ఇద్దరు మహిళలకు తీవ్రంగా గాయాలు

**నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**



కూలీలతో వెళ్తున్న ఆటో మంగళవారం నేలకొండపల్లి గ్రామం వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఇద్దరు మహిళలకు తీవ్రంగా గాయాలైనాయి. సూర్యాపేట జిల్లా చిలుకూరి మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంకు చెందిన వ్యవసాయ కూలీలు అనాసాగరం గ్రామంలో నాటు వేసేందుకు వెళ్ళి తిరిగి తమ స్వగ్రామంకు ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు చెప్పారు. ఈ ప్రమాదంలో కూలీలు నేతి నాగమణి, రెడపంగి నాగమణి అనే మహిళలకు తీవ్రంగా గాయాలు అవ్వడంతో నేలకొండపల్లి పిహెచ్‌సిలో ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. స్దానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## తాతా నిఖిల్‌కి బీఆర్ఎస్ శ్రేణులు నివాళులు

**తిరుమలాయపాలెం, జనవరి 24, ప్రభాతవార్త :**

బెంగుళూరు రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తతా మధుసూదన్ కుమారుడు తాతా నిఖిల్ చౌదరి మరణించారు. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పిండిప్రోలు గ్రామంలో నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాతా మధుసూదన్, ఆయన సోదరుడు విశ్వేశ్వరరావు, నాగమని దంపతులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకును ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, ఎంపీటీసీ చదావత్ శంకర్, సర్పంచులు వీరబోయిన మౌనిక శ్రీనివాస్, దరావత్ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు పొలేపొంగు వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కోటి జాదవ్, రాయబారపు రమేష్, మల్లీడు వెంకన్న, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## బ్రిలియంట్ స్కూల్ నందు ఉచిత అక్షరాభ్యాసం

సారపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని శ్రీ సర్వసతీ మాత పుట్టినరోజు సందర్భంగా ఈనెల 26న బూర్గంపహాడ్ మండలంలోని మూడు సంవత్సరాలు ఆపై వయసు గల చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసం వెల్ది శశిసాయి శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు బ్రిలియంట్ స్కూల్ ప్రాంగణం నందు ఉచిత సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్షరాభ్యాసం చేయించదల పిల్లల తల్లిదండ్రులు పూజ సామాగ్రిని తీసుకునిరాగలరు అని బిఎన్ఆర్ తెలియజేశారు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ స్కూల్ జూనియర్ కాలేజ్, సారపాక సెల్ నెంబర్:9866283566 , 7675040619లకు సంప్రదించండి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలిక దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాలికలు ప్రస్తుత సమాజంలో నూతన మార్పులకు అనుగుణంగా ఉన్నత స్థానలకి ఎదగాలని అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు స్త్రీలను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వేలసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజ కార్యక్రమలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రాసాధాలు స్వీకరించారు. మధ్యాహ్నం దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తమార్కండేయ జయంతి ఉత్సవం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మహ ఋషి భక్తమార్కండేయ జయంతి ఉత్సవాలను భద్రాచలం మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు తంగేటి కృష్ణ, అధ్యక్షులు అనుముల గంగాధర్ ఆధ్వర్యంలో మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అనుముల గంగాధర్ మాట్లాడుతూ .. నేడు మార్కండేయ పద్మశాలీలకు ఆరాధ్యదైవం చిరంజీవి అయిన పరమ శివ భక్తుడు మహ ఋషి భక్తమార్కండేయ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ప్రతి పద్మశాలి కులదైవమైన భక్తమార్కండేయ చరిత్రను తెలుసుకుని భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. భక్తికి మరోరూపమైన మార్కండేయ చరిత్ర నేటి యువతకు ఆదర్శంగా ఉండేటట్లు పెద్దలు తెలియజేయాలని ఈ సందర్భంగా వచ్చిన పద్మశాలి సభ్యులందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం కార్యదర్శి ఏలూరి సూరిబాబు, ఉపాధ్యక్షులు జొన్నాదుల రాజేశ్వరరావు, కోశాధికారి గోసంగి శ్రీనివాస్, దుర్గా స్వీట్స్ సుధాకర్, బిర్రు నర్సింహారావు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంజూరైన నిధులను పెద్దడొంకకు మాత్రమే ఖర్చు చేయాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోల్ రెడ్డిపాలెం గ్రామాల్లో పెద్దడొంక రోడ్డు కొరకు సమావేశమైన రైతులు పెద్దడొంకకు మంజూరైన నిధులను పెద్దడొంకకు ఖర్చు చేయాలని గ్రామంలో రైతులు డిమాండ్ చేశారు. ఈ డొంక నుండి దాదాపు 400 మంది రైతులు నడిచే దారిని పొయ్యాలని ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. ఈ రోడ్డు పొడువునా దాదాపు 2800 వందల ఎకరాలు సాగు భూమి ఉందని, ఈ రోడ్డున చిన్నా, సన్నకారు రైతులు సాగు చేసుకుంటున్నారనివర్షాకాలంలో ఈ ప్రాంత రైతులు మొత్తం ఈ రోడ్డు మీద నడవలేని పరిస్థితి ఏర్పడిందని, వర్షాకా లంలో మోకాళ్ళ లోతు బురద పోవాలంటే పరిస్థితి చాలా దారుణంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మా రోడ్డుకు మంజూరైన నిధులను మా రోడ్డుకే ఖర్చు చేయాలని రైతులు కోరుతున్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రదీప్‌ని నియామకం పట్ల హర్షం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

భద్రాద్రికొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భద్రాచలం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఎడారి ప్రదీప్ కుమార్ నియమితులైనట్లు ఆ పార్టీ రాష్ట్ర శాఖా అధ్యక్షులు శివసేనారెడ్డి సంబంధిత నియాయకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ .. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోరిక సాయిశంకర్‌నాయక్ ప్రోత్సాహం ప్రోద్బలంతో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గురజాల యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ ముదిరాజ్ ఎంతో బాధ్యతాయుతమైన జిల్లా పదవిని కట్టబెట్టడం చాలా సంతోషం, ఆనంద దాయకమని, తనపై పెట్టిన ఈ బాధ్యత పట్ల జిల్లా స్థాయిలో పదవికి వన్నె తెచ్చేలా రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ తరుపున ప్రజల పక్షాన నిలిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పట్ల నిత్యం ప్రజాక్షేత్రంలో, ప్రజావ్యవస్థలో అలుపెరగని పోరాటం చేస్తానని, అందుకుగాను జిల్లా యూత్ కాంగ్రెస్‌ని సైతం ఒకతాటిపైకి తెచ్చేలా కృషి చేసేలా సమన్వయంతో మెలిగేలా పాటుపడతానని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.



## ఏసీడీ విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి: వ్యకాస

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



సామన్య ప్రజలకు భారంగా మారుతున్న ఎసీడీ విద్యుత్ ఛార్జీలను తాగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఎలామంచి సీతారామయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మర్మం చంద్రయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ఎసీడీ ఛార్జీలను అదనంగావేసి సామన్య ప్రజలపై మోయలేని భారన్ని పెట్టిందాని, ప్రభుత్వం వెంటనే స్పందించి, ఏసీడి విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అధిక లోడ్ పేరుతో ఛార్జీలను పెంచి సామన్యుని నడ్డి విరుస్తుందాని ఆయన అన్నారు. విద్యుత్ ప్రవైట్ పరం చేసే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి పాలపడుతుందని ఆయన దీయపడ్డారు. సామన్యుడిపై వేసిన ఏసీడీ విద్యుత్ ఛార్జీలు తగ్గించక పోతే వ్యాకాస ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృక్తం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సొయోం వీర్రాజు, జిల్లా కమిటీ సభ్యురాలు రాజశ్వేరి, అపక రంగయ్య, బట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొరస నాగరాజుర తదితరులు పాల్గొన్నారు.

## బాలిక దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బండారు గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి లిదియ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో నూతన మార్పులకు అనుగుణంగా బాలికలు మంచీగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోది ంచాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.సరోజిని మాట్లాడు తూ.. ఆడపిల్లలు ఎందులో తక్కువ కాదని, ఆడపిల్లలు తామ భవిషత్తు ను బంగారు భవిషత్తుగా రూపుదిద్దుకోవాలని తెలిపారు. ప్రధానో పాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. మానవుని జన్మకు స్త్రీ అని ప్రతి ఒక్కరూ స్త్రీని గౌరవించాలని, స్త్రీలు ఉన్నత స్థాయికి ఎదిగేలా అందరూ సహాకారించాలని పిలుపునిచ్చారు. బాలిక దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న బాలికలు ఆట, పాటలతో ఆలరించారు. ఉపాధ్యాయులు ఎవి.సీతారాం, అంగన్వాడీ టీచర్ కే.భద్రమ్మ, వి.నర్సమ్మ, ఆయా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కాషాయ మయం అయిన చిన్న గోపతి

**అంగరంగ వైభవంగా పార్టీ దిమ్మె ఆవిష్కరణ**
**పలు కుటుంబాలు బిజేపీలో చేరిక**
**ప్రజా పథకాలు అమలు చేయంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది....**
**ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు...**
**తెలంగాణాలో కాషాయపు జెండా ఎగరడం ఖాయం**
**గల్లా సత్యనారాయణ**



**బోనకల్/కొణిజర్ల, జనవరి 24, ప్రభాతవార్త ః** స్థానిక మండల కేంద్రంలోని చిన్నగోపతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ దిమ్మెల ఆవిష్కరణ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిప్పటి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరరావులు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పలు కుటుంబాలను పార్టీ కండువ కప్పుతూ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మాట్లాడుతూ..... తెలంగాణాలో రాబోయేది కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, దేశ రక్షణ కోసం, ప్రజల సంక్షేమం కోసం ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రజలకు మేలు చేసే ఎన్నో పథకాలను క్షేత్రస్థాయిలో అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్నారని, అట్లాగే రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పార్టీ పరుగులు పెడుతుందని, చేరికలు గణనీయంగా పెరిగాయని, వాడ వాడలా, పల్లె పల్లెల్లో ప్రతి పట్టణాలలో ప్రజలందరూ బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, రాష్ట్రం నలుమూలల మార్పు మొదలైందని వాఖ్యానించారు. వైరా నియోజకవర్గానికి గాలికి వదిలేసారని, రాబోయే ఎన్నికలలో సీట్ల కోసమే ప్రస్తుత టీఆర్ఎస్ నాయకులు పోటీ పడుతున్నారు... తప్ప నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసారని, నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డు గాని కొత్త పెన్షన్లు గాని కొత్తగా ఉద్యోగాల రూపకల్పన గని, పంట చేనులకు నీళ్ళు ఇవ్వడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు సరస్వతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నున్న రవికుమార్, శ్యాంరాథోడ్, జిల్లా నాయకులు శీలం పాపారావు, వీరెల్లి రాజేష్, బండారు నరేష్, దొడ్డా అరుణ, పమ్మి అనిత, సుదర్శన్, ప్రవీణ్, మధు, నరేష్, కొల్లి సుధాకర్, వెంకటకృష్ణ, పాపగంటి నరేష్, కొమ్ము విజయ్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్ల్స్ చైల్డ్ డే కార్యక్రమం



**బోనకల్/కొణిజర్ల, జనవరి 24, ప్రభాతవార్త ః** నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే సందర్భంగా పౌరా స్వచ్ఛంద సంస్థ టీం లీడర్ సౌజన్య ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలో రావినూతల గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, బ్రాహ్మణపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీం లీడర్ సౌజన్య మాట్లాడుతూ.... బాలికల పట్ల వివక్షతను అంతమొందించాలని, పబ్లిక్ ప్రదేశాల్లోనూ ప్రైవేట్ ప్రదేశాలను మహిళలు బాలికల పట్ల అన్ని రకాల హింసలను నిరోధించాలి. ట్రాఫికింగ్ లైంగిక, ఇతర రూపంలో వేధింపులను రూపుమాపాలి. అన్ని రకాల హానికరమైన పద్ధతులను రూపుమాపాలి. బాల్య వివాహాలు, బలవంతపు పెళ్ళిళ్ళు చేయడం నిరోధించాలని, రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల్లో అన్ని స్థాయిలోనూ స్త్రీలు నిర్ణయాధికారం కలిగి ఉండేటట్లు చేయాలని బాలికను పుట్టుకకు ముందే బ్రతకనివ్వమని, ఈ విధంగా బాలికలపై జరుగుతున్న వివక్షత గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు భావజాలంతో ప్రజా సేవ చేసిన నేత పరిటాల

**మధిర,జనవరి 24, ప్రభాతవార్త ః** కమ్యూనిస్టు భావజాలంతో ప్రజా సేవకు అంకితమయై రాయలసీమ ఫ్యాక్షన్ను ఎదుర్కొన్న నాయకుడు పరిటాల రవీంద్ర అని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ వాసిరెడ్డి రామనాథం మంగళవారం పేర్కొన్నారు. మధిరలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పరిటాల రవీంద్ర 8వ వర్ధంతిని నిర్వహించారు. రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ... కమ్యూనిస్టు భావజాలాలు ఉన్న పరిటాల ఎన్టీఆర్ పార్టీలో చేరి రాయలసీమలో తన ప్రజ్ఞా పాఠవాలతో ధైర్య సాహసాలతో అక్కడి ఫాక్షన్ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచి పేదబడుగు, బలహీన వర్గాలకు వ్యవసాయ



కార్మికులకు రైతులకు మహిళలకు అండగా ఉండి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారన్నారు. ఎంతోమంది పేద జంటలకు వివాహాలు జరిపించేవాడని పలు విధాలుగా సహాయం చేసేవారని తెలిపారు. ఈ క్రమంలో గుండాల వలన తనకు ప్రాణహాని ఉందని తెలిసికూడా ప్రజలను కాపాడేవారు పరిటాల రవి టీడీపీ పార్టీ ఆఫీసులో మీటింగ్లో ఉండగా అప్పటి ప్రభుత్వం అండతో కాల్పులు జరిపి హంతకులు పరిటాలను హత్య గావించటం ప్రజలు ఇప్పటికి మరచిపోలేదని రామనాథం అన్నారు. వీరుడు ఎప్పటికి మరణించడని ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేఖర్బాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, మార్నేడు పుల్లారావు, పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, దేవభక్తుని వెంకట్, కాశీరావు, నట్టు వెంకటేశ్వర్లు, చెన్నం స్వామి తదితరులు పాల్గొని పరిటాల చిత్రపటానికి నివాళులర్పించి పరిటాలను అందరూ స్మరించుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదే పరిటాలను అందరూ స్మరించుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదే పరిటాలను అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

## ఈ నెల 26న హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర

**ఎర్రుపాలెం, జనవరి 24, ప్రభాతవార్త ః** కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్గాంధీ చేపట్టిన జోడో యాత్ర ముగింపు సందర్భ ంగా ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ఈ నెల 26న మధిర నియోజవకర్గంలో ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామం నుంచి ప్రారంభమౌతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పాల్గొని ఉదయం 8గంటలకు జాతీయ జెండా గీతాలాపన అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఈ యాత్రను ప్రారంభిస్తారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా కోరారు.

# రైతు భీమా చెక్కు పంపిణీ


**పలు కుటుంబాలను పరామర్శ**
**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు**



**బోనకల్, జనవరి 24, ప్రభాతవార్త ః** బోనకల్ మండల కేంద్రంలో రూ. 5లక్షలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ, రైతు భీమా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు పరామర్శించారు. బోనకల్ మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్కుమార్ సిఫారసుతో, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు చొరవతో మంజూరైన రూ. 5లక్షలు విలువ చేసే 11 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు పంపిణీ చేశారు. అనంతరం మారీదు వెంకటేశ్వర్లు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గుగులోత్ సైద ఇటీవల మరణించడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభీమా పథకం ద్వారా మంజూరైన రూ. 5లక్షలు చెక్కను వారి కుటుంబానికి అందజేసి, మరణించిన వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపునేని సుధాకర్రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ కొండ, టీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కేబుల్ మల్లికార్జున్రావు, మోదుగుల నాగేశ్వరరావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**చింతకాని, జనవరి 24, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన దొబ్బల బుసయ్య అనే వృద్ధుడికి ఇటీవల కాలంలో అనారోగ్య పాలై ఆస్పత్రి స్థాయికి మించిన ఖర్చవడంతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకొనగా రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్కుమార్ సిఫారసు మేరకు రూ. 40వేలు మంజూరి అయిందని, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిలారి సూర్యప్రకాశరావు, ఆలస్యం రాములు, కోట బుచ్చాలు, ఎంపీటీసీ కొల్లి యామిని తదితరులు పాల్గొన్నారు.




## డ్రాయింగ్ పోటీల్లో చిన్నారుల ప్రతిభ

ములకలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో చదివే పిల్లలకు మంగళవారం పాఠశాల యాజమాన్యం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల హెచ్‌ఎం జగన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శెనగపాటి సీతారాములు ప్రశంసా పత్రాలు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## సమ్మక్క పగిడిద్దరాజుల కల్యాణం జోడోయాత్ర ఆహ్వానపత్రికల ఆవిష్కరణ

ములకలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :



వనదేవత శ్రీసమ్మక్క పగిడిద్దరాజుల కల్యాణ జోడోయాత్ర ఆహ్వానపత్రికను ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ మండల పరిధిలోని కేశవాపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్వంచ పెద్దమ్మతల్లి, గుడిపాడులో శ్రీమోక్ష వెంకటేశ్వరస్వామి, ములకలపల్లి మండలం పూసుగూడెం పంచాయతీ సీతారాంపురంలో సోయం గంగులగూడెం సమ్మక్క, సారలమ్మ గద్దెలు, జగన్నాధపురం మడివారి ఇలవేల్పు గడికామరాజులను దర్శించుకుని చిరుమళ్లలో జరిగే కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం తెలిపినట్లు పేర్కొన్నారు. 9 తెగల సమన్వయకర్తతో పాటు ఊకే ముత్తేశ్వరరావు, సోయం చిన్నారి, భిక్షం, కృష్ణకుమార, రజనిబాబు, ఆర్మీబాబు, చంటిబాబు, పద్మ, పెద్దమ్మాయి, ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ సన్మానం

ములకలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :

ములకలపల్లి టీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ శాలువాలతో ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. పాఠశాలకు చెందిన కె.ప్రణతిశ్రీ హుబ్లీలో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీలో జిల్లా తరఫున ఆడి ప్రథమ బహుమతి, శ్రీ.మైత్రీ జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిందని, కె.పల్లవి రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీల్లో తృతీయ బహుమతి గెలిచినందుకు కలెక్టర్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పోడు పోరాటానికి సిద్ధం కావాలి: మాజీ ఎమ్మెల్యే

జూలూరుపాడు, జనవరి 24 - ప్రభాతవార్త:



మరో పోడు పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం బానోత్ ధర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ వస్తే మన నిధులు, మనకు మన ఉద్యోగాలు, మన భూములు మనవి అని మాటలు చెప్పి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పుడు కుర్చీల కోసం కొట్లాడుతున్నారని, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని అన్నారు. చెప్పినట్లుగా ప్రజలకు ఇంకా పట్టాలు ఇవ్వలేదని, త్వరలోనే పోడుభూముల కోసం పోరాటాలు ప్రారంభిస్తామని, ప్రజలంతా పాల్గొనాలని కోరారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పోడు సమస్యపైఊ గ్రామ గ్రామాన ప్రచార యాత్ర ఉంటుందని, ఫిబ్రవరి 13వ తేదీన ఛలో ఐటీడీఏ కార్యక్రమం చేపడుతున్నామని, ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున దర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ కృష్ణ, బానోత్ ధర్మ, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, లింగాల వీరభద్రం, ఇర్పా రాజు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

సుజాతనగర్, జనవరి 24 - ప్రభాతవార్త:




మండలంలోని ధన్వంతరి ఫార్మసీ, ఎంబీఏ కాలేజీలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహజంచారు. జిల్లా ఎస్పీ వినీత్ పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో బాలికలు బాలురతో సమానంగా పరిగణించబడాలంటే బాలికలు మూడు అంశాలను గుర్తించుకోవాలన్నారు. విద్య, ఉద్యోగం, సాధికారత గురించి ఆయన వివరించారు. అనంతరం ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌బాబు, వైస్ చైర్మన్ రాజ్యలక్ష్మీ, డైరెక్టర్ దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజు, ఎంబీఏ ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నర్సింహాసాగర్‌లో ఘనంగా బొడ్రాయి, గ్రామదేవతల ప్రతిష్ట

సుజాతనగర్, జనవరి 24 - ప్రభాతవార్త:



మండలంలోని నర్సింహాసాగర్ పంచాయతీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ బొడ్రాయి శ్రీదేవి భూదేవి సమేత పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరిగాయి. అంగరంగ వైభవంగా ఈ పూజలు జరిగాయి. చివరి రోజు గ్రామంలోని ఆడబిడ్డలు అమ్మవార్లకు బోనమెత్తారు. ఉఖ్య అతిథిగా శ్రీను చౌహాన్, తేజావత్ చందు నాయక్, డాక్టర్ లావుడ్యా మంగీలాల్, బానోత్ వెంకట్, బానోత్ హాతీరాం సర్పంచ్, లావుడ్యా రాందాస్, వినాయక్, దేవ్‌సింగ్, బానోత్ రామనాథం, గ్రామ పెద్దలు లావుడ్యా మంగ్యా, తేజావత్ హరిసింగ్, లావుడ్యా బల్లు, చందర్, కిషన్‌లాల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొని పూజలు చేశారు.

## సీఎం యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ములకలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ ఆసుపత్రి పాల్వంచ బ్లడ్ స్టోరేజ్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వైద్యులు ముక్కంటేశ్వరరావు, సోమరాజులు ప్రారంభించారు. ఈ శిబిరానికి వచ్చిన యువకులు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటం అభినందనీయమని, నేటి యువత రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం గొప్ప విషయమన్నారు. సాయి కల్యాణ్, సర్పంచ్‌లు నాగరాజు, సుధాకర్, రఫీ, కుంజా వెంకట్, సున్నం రాజు, బ్లడ్ బ్యాంకు బాధ్యులు రమేష్, క్రిష్టఫర్, స్టాఫ్‌నర్సు లేఖ, చిరుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## వార్తా క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:



వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం స్వేరోజ్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు, రంగాపురం సర్పంచ్ హరి, ఉప సర్పంచ్ సురేష్‌లు ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలను వారు అభినందించారు. మంచి మంచి కథనాలు రాస్తున్నారని, వార్తా కథనాల వల్ల బాధితులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. అవినీతి, అక్రమాలు వెలికితీయడంలో, నిజాలను నిర్భయంగా చెప్పడంలో వార్తాపత్రికకు సాటిఎవరు లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, రూరల్ రిపోర్టర్ సంపత్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

జూలూరుపాడు, జనవరి 24 - ప్రభాతవార్త:



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఎంపీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడని ఆయన కొనియాడారు. రామిశెట్టి నాగేశ్వరరావు, రోకటి సురుఏష్, రామిశెట్టి రాంబాబు, చౌడం నరసింహారావు, బొడ్డు కృష్ణయ్య, సిరంశెట్టి రామారావు, మల్లెల నాగేశ్వరరావు, పెంటికల వీరబాబు, వడ్డే వెంకటనారాయణ, ఉసికల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అక్షర చిట్‌ఫండ్స్ కార్యాలయానికి తాళం వేసిన ఖాతాదారులు




*పాల్వంచ క్రైం, జనవరి 24 - ప్రభాతవార్త:*
ప్రజలను ఆకట్టుకునేలా ఫైనాన్స్ చిట్‌ఫండ్స్ ప్రాంతీయ కార్యాలయాలు మీకు ఉన్న అవసరాలకు డబ్బు అవసరం ఉంటే మీ అవసరాలకు మేము తీరుస్తాం మీకు ఉపయోగపడేలా మా చిట్‌ఫండ్ మీ వెన్నంటే ఉంటుందని ప్రారంభ సమయంలో వారు ప్రచారాలు చేసుకుంటారు. అనంతరం కొన్ని నెలల తర్వాత అమాయక ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డులు తిప్పేసిన చిట్‌ఫండ్స్ కొన్ని అయితే మరికొన్ని చిట్‌ఫండ్స్ సభ్యులు తమ అవసరాలకు పాడుకుంటే నెలలు సంవత్సరాలు పాటు చిట్‌డబ్బులు ఇవ్వకుండా తిప్పించుకునే చిట్‌ఫండ్స్ మరికొన్ని ఉన్నాయి. ఈ కోవకు చెందిందే పాల్వంచలోని అక్షర చిట్‌పండ్ ఏజెంట్లకు అధికంగా ఇస్తూ కస్టమర్లకు ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తామని తమ సొమ్ము మా వద్ద భద్రంగా ఉంటుందని మాయమాటలు చెప్పి పాల్వంచలోని అక్షర చిట్‌ఫండ్స్‌లో ఘరానా మోసం బట్టబయలు అయింది. పొదుపు పేరు చెప్పి అక్షర ఛిట్‌ఫండ్ నిర్వాహకులు నిండా ముంచేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్టిపాట పాడుకున్న ఖాతాదారులకు సకాలంలో డబ్బులు తిరిగి చెల్లించకపోవడం వల్ల చిట్‌ఫండ్ ఆఫీస్‌లో ఖాతాదారులు ఆందోళనకు దిగారు. చిట్టిపాడి నెలలు గడుస్తున్నా తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహించిన ఖాతాదారులు అక్షర చిట్‌ఫండ్ కార్యాలయానికి తాళం వేశారు. తమకు న్యాయం జరిగేదాకా తాళం తీసే ప్రసక్తేలేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు.




## ఏబీఎన్ రాజు మృతికి సంతాపం

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



సీనియర్ జర్నలిస్టు ఏబీఎన్ రాజు మృతదేహానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్న వయసులోనే గుండెపోటు రావడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు నవ్వుతూ ఉండే రాజుకి ఇలా జరగడం చాలా బాధాకరమైందని అన్నారు. రాజు మరణవార్త పత్రికా లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## అతిగా మద్యం తాగిన కేసులో ఇద్దరికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, జనవరి 24 - ప్రభాతవార్త:*
అతిగా మద్యం తాగిన కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ (ఎఫ్ఏసీ), సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బత్తుల రామారావు మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చాతకొండ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై ప్రవీణ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీ డ్రైవర్ ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంకు చెందిన షేక్ కరీముల్లా, మోరంపల్లి బంజర వేపలగడ్డకు చెందిన మడకం సందీప్ బైక్‌పై వస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయగా అత్యధికంగా మద్యం తాగినట్లు రుజువైంది. కోర్టులో హాజరు పర్చగా వారు ఇద్దరు నేరం అంగీకరించినందున ఇద్దరికి రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు పీసీ పర్స రామకృష్ణ సహకరించారు.

## టీవీపీఎస్ ఆ్వధ్యంలో ఆత్మీయ సమ్మేళనం



*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*
తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం (టీవీపీఎస్) ఆధ్వర్యంలో దివ్యాంగ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 29వ తేదీన ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని గుండపనేని సతీస్ అన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారీ, సుబ్బరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## చాతకొండ ఉన్నత పాఠశాలలో బాక్సింగ్ శిక్షణ

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 24 - ప్రభాతవార్త:*
మండలంలోని చాతకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఆత్మరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ బాదావత్ అనూష పాల్గొని బాక్సింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈనెల 24 నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డిగ్రీ కాలేజీ విద్యార్థినిని అభినందించిన కలెక్టర్


*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*



పాల్వంచ ప్రభుత్వ డిగ్రీకాలేజీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పొట్లపూవు హరిప్రియ హైదరాబాద్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయిలో మూడవ స్థానం సాధించింది. అదే విధంగా బాక్సింగ్ ఛాపియన్‌షిప్‌లో బంగారు పతకం, ప్రథమ స్థానంలో నిలిచింది. బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో కలెక్టర్ అనుదీప్ పాల్గొని విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, పగిడికత్తుల విజయ్‌కుమార్, పొట్లపువ్వు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలసిన నిర్వాసితులు

*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*



తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావుకు భూ నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. స్థానిక జీఎం కార్యాలయంలో ఫక్కిర్‌గడ్డ, ఆకుదారివాడకు చెందిన నిర్వాసితులు కలసి వినతి పత్రం అందజేశారు. 2015 నుండి తమ భూములను తీసుకున్న సింగరేణి సంస్థ నేటి వరకు నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తుందని, దీంతో తమ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని వాపోయారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని కోరగా 10 రోజులలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు ఆకుదారి మమతరాయమల్లు, కోల రాయమల్లు, బుర్ర కుమారస్వామి, భీముని మహేందర్, బౌతు రాయమల్లు, సెగ్గెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాజు మృతికి రజాక్ సంతాపం

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



ఏబీఎన్ రాజు మృతికి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ నివాళులర్పించారు. గుండెపోటుతో ఏబీఎన్ రాజు మరణించడంతో మంగళవారం గుండెపుడిలోని ఆయన నివాసంలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎస్‌కే గౌస్, శ్రీనివాస్, శ్రీకాంత్, హైదర్ ఆలీ ఉన్నారు.

## ఏబీఎన్ రాజుకు నివాళులర్పించిన విప్

*కొత్తగూడెం, జనవరి 24 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామానికి చెందిన ఏబీఎన్ రిపోర్టర్ రాజు మృతికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నివాళులర్పించారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

## కథా, కవితా రచనలో డీఏవీ విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*
స్థానిక కేటీపీఎస్ డీఏవీ స్కూల్ విద్యార్థులు ఈ నెల 21, 22 తేదీల్లో జరిగిన కథా, కవితా రచనలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనపర్చారు. మొత్తం 40 పాఠశాలల నుంచి 235 మంది విద్యార్థులు పాల్గొనగా డీఏవీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఫణింద్ర, ఆర్. జెసింతరాజ్‌లు బహుమతులు అందుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ రామారావు అభినందించారు.

# పునాదుల్లోనే 'డబుల్ బెడ్ రూం ఇండ్లు

## ఆందోళన చెందుతున్న బాధితులు

*మణుగూరు రూరల్,జనవరి 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజనులకు,నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రకటించినా ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. వివరాల్లోకి వెళితే..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని బుగ్గ, ఖమ్మం తోగు గ్రామాలల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,సంబంధిత అధికారుల,ప్రజాప్రతినిధుల పర్యావేక్షణ లేకపోవడంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పూరి గుడిసెడిలో నివాసం ఉంటే అమాయక గిరిజనులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయంటే పొంగిపోయారు.. ఉన్న ఇల్లు పీకి చిన్నపాకలో నివాసం ఉంటూ నానా అవస్థలు పడుతున్నారు. రెండు సంవత్సరాల కాలంలో 60 డబుల్ ఇండ్లకు గాను కనీసం ఒక్కటి అంటే ఒక్కటి కూడా నిర్మించక పోవడం పునాది దశలోనే నిర్మాణ పనులు ఉండటం సంబంధిత



అధికారుల,కాంట్రాక్టర్ పని తీరుకు అద్దం పడుతోంది. చుట్టు దట్టమైన అడవులు చీకటి పడితే క్రురమృగాల అరుపులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఉన్నదంటో చిన్న నివాసం ఏర్పాటు చేసుకొని సుమారు 90 ఏండ్లుగా జీవనం సాగిస్తున్నారు బుగ్గ,ఖమ్మంతోగు గ్రామాల గిరిజన ప్రజలు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తామని త్వరగా ఇండ్లను ఖాళీ చేయాలని కాంట్రాక్టర్,హౌసింగ్ అధికారులు చెప్పడంతో..ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న ఇండ్లను పీకేశామని పాములు,తేలు,విష పురుగుల నడుమ పిల్లలు,వృద్దులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని త్వరితగతిన డబుల్ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు.. ప్రభుత్వం అరకొరగానే నిధులు మంజూరు చేయడం,అధిక వ్యయం కారణంగా సంబంధిత కాంట్రాక్టర్లు డబుల్ ఇళ్ల నిర్మాణాలను చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

**తాటి పొట్టెమ్మ :** నీటిలో ఉన్న చేపను తీసి ఒడ్డున పడేసినట్లుగా మా బతుకులు తయారయ్యాయని రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి ఎవరు పట్టించుకోవడం లేదని..టీవీలలో కేసిఆర్ మాటలు మేము వింటున్నామని..మా బాధలు పెద్ద సారుకు చెప్పలేక పోతున్నామని బుగ్గ గిరిజన బిడ్డలు వాపోతున్నారు.

**గ్రామస్తులు వజ్జా సుక్కమ్మ:** డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వస్తుందని పెద్దగా ఉన్న ఇల్లును కూల్చుకొని ఇబ్బందులు పడుతున్నాం..కనీసం చుట్టాలు కూడ మా ఇళ్లకు రావడం లేదని,ఇళ్ల నిర్మాణానికి వాడే ఇసుక చువ్వలు తుప్పుపడు తున్నాయని.. ఇప్పటికైనా ప్రభుత్వం,సంబధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి తమ కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆ పార్టీ మండల కార్యదర్శి కనితి రాముడు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధికి వద్దిరాజు రవిచంద్ర కృషి చేశారని రాజ్యసభ సభ్యుడిగా జాతీయ స్థాయిలో కూడా పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు ఎండి.జానీపాషా, తూనికి కామేష్, సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ సోడే తిరుపతిరావు, దామర్ల శ్రీనివాసరావు, తెల్ల శేఖర్, కొమ్ము రంజిత్‌కుమార్, గొసంగి కిరణ్, జిలకర్ర గంగారాజు, రాము తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాజ్యసభ సభ్యుడు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా దుమ్ముగూడెం మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామంలో మున్నూరుకాపు దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు పూడోట సూరిబాబు ఆధ్వర్యంలో కేకును కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పర్ణశాల పిహెచ్‌సీలో రోగులకు, గర్భిణీ, బాలింతలకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మున్నూరు కాపు సంఘం నాయకులు తంగ్రపల్లి వెంకటేశ్వరరావు, లంక శివ, బోనసి వెంకటేశ్వరరావు, కొమ్ము సురేందర్, పూడోట శ్రీనివాసరావు, పోగాకు నారాయణ, కొమ్ము సత్యనారాయణ, పాశం వెంకటేశ్వరరావు, తంత్రపల్లి శ్రీనివాసరావు, ఆకుల రామకృష్ణ, చుక్క వెంకటేష్ పాల్గొన్నారు.



# ఆయుష్ సేవలకు ఆదరణ

**పాడి ద్రవ రూపాల స్థానంలో మాత్రలు**

**ఆసుపత్రికి పెరుగుతున్న రోగులు**

**ఆయుష్ సేవలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం**



*కరకగూడెం,ప్రభాతవార్త:*

రోజురోజుకు ఆదరణ తగ్గుతున్న ఆయుష్ వైద్యానికి ఇప్పుడిప్పుడే మళ్లీ మంచి రోజులు వస్తున్నాయి.ఇప్పటి వరకు ఆయుష్ ఆసుపత్రులకు వెళ్లే రోగుల పంపిణీ చేసే ఔషద పొడి,ద్రవ పదార్థాల రూపంలోని మందులు,ముద్దలాగ ఉన్న ఔషదాలను కాగితాల పొట్లం కట్టి ఇచ్చేవారు. ఒక్కోసారి కాగితపు పొట్లం చిరిగి పోవడంతో వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడేది. సీసాలు,డబ్బాలలో సరఫరా చేసే పొడి పనికి రాకుండా పోయేది.దీని స్థానంలో కొత్తగా ప్యాకింగ్ చేసిన మాత్రలను సరఫరా చేస్తున్నారు. విలువైన ఔషదాలు వృధా కాకుండా రోగులకు నాణ్యమైన సేవలందాలన్న ఉద్దేశంలో చేపట్టిన మాత్రల తరహాలో ప్యాకింగ్ చేసిన ఔషధాలను పంపిణీ చేయడంతో ఆయుష్ ఆసుపత్రికి రోగులు సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

**గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.**

కరకగూడెం ఆయుష్ ఆసుపత్రిలో వైద్యులుగా కుమారస్వామి పని చేస్తున్నారు. కొన్నాళ్ల నుంచి ఆయన ఆయుష్ వైద్యంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టారు.ముందుగా సభలు ఏర్పాటుచేసి ప్రజా ప్రతినిధులకు సేవలు,మందుల గురించి వివరించారు.క్రమంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు,పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.అక్కడే రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తున్నారు.ఆసుపత్రులకు వచ్చే రోగులకు వ్యాధి నయమయ్యేవరకు మందులను ఇస్తూ ప్రజల్లో ఆయుష్ వైద్యంపై ఆదరణ పెంచే ప్రయత్నం చేస్తున్నారు.రోగికి ఎమర్జెన్సీ ఉన్నప్పుడు మాత్రమే అల్లోపతి చికిత్స చేయించుకోవాలని,అన్నిరకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద మందులను వాడి తగ్గించుకునే అవకాశం ఉందంటున్నారు. వైద్యులు.ఇదిలా ఉంటే కరకగూడెం ఆయుష్ ఆసుపత్రికి సొంత భవనం లేదు.గతంలో అల్లోపతి డాక్టర్ ఉండేందుకు నిర్మించిన పాత భవనంలోనే ఆయుష్ ఆసుపత్రి కొనసాగుతుంది.

**ప్రజల్లో అవగాహన పెరగాలి కరకగూడెం ఆయుష్ వైద్యులు కుమారస్వామి**

'ఆయుష్ వైద్యంపై ప్రజల్లో అవగాహన పెరగాలి. రోగులు ఒకసారి వచ్చి తీసుకెళ్లి మందులను మధ్యలోనే మానేస్తున్నారు.దీనివల్ల ఉపయోగం లేదు.ఆయుష్‌లో వ్యాధి మూలాలను కనిపెట్టిన చికిత్స చేసే అవకాశం ఉన్నందున దీర్ఘకలి వ్యాధి గ్రస్తులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఆయుష్ మందులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండదనేది ప్రజలు గ్రహించి వైద్యం చేయించుకోవాలి..

**దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు భరోసా**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆయుర్వేదం, హోమియోపతి,యునాని.వైద్య కేంద్రాలు నిర్వహిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు,మూత్ర పిండాలు, థైరాయిడ్, చర్మసంభదిత, రక్తపోటు, పైల్స్, స్థూలకాయం,కీళ్లనొప్పులు,పక్షవాతం,తదితర రుగ్మతులతో బాధపడేవారు వారికి ఆయుష్ కేంద్రాల్లో నాణ్యమైన మాత్రలు పంపిణీ చేస్తున్నారు. ఇంతకు ముందు ద్రవ రూపంలోని మందును వెంట తీసుకెళ్లాలంటే ఇంటి నుంచే సీసాలు తెచ్చుకోవాల్సి వచ్చేది.ప్రస్తుతం ఆ పరిస్థి లేదు.రోగులు సాధారణ ఆసుపత్రి తరహాలో ఆయుష్ వైద్య కేంద్రానికి వెళ్లి మాత్రలు తీసుకుంటున్నారు.

# కంటి వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోండి

**-డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాంబాబు వెల్లడి**

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

కంటి వెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాంబాబు వెల్లడించారు. కంటి వెలుగు శిభిరంకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి నందు పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాన్ని ఆయన సందర్శించారు. శిభిరంలో వైద్య సిబ్బంది పని తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ వైద్య సిబ్బంది లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రజలతో కలిసిపోయి వారిలో ఉన్న కంటి సమస్యలను గురి_ంచి, తగు వైద్య పరీక్షలు జరిపి కావలసిన కళ్ళజోళ్ళను పంపిణీ చేయాలని ఆయన హెల్త్ సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఎంవో డాక్టర్ మణిబాబు, ప్రవీణ, హెచ్ఇవో దేవేందర్, వీరన్న, చంద్రశేఖర్, పిహెచ్ఎన్ చావ దుర్గ, ఏఎన్ ఎంలు జ్యోతి, నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఒలంపియాడ్ సక్సెస్ మీట్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం




సెక్రటరీ ఇ లక్ష్మీనారాయణ, రెజోనెన్స్ స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావులు ఒలంపియాడ్

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 24, ప్రభాతవార్త :** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజోనెన్స్ స్కూల్‌లో ఒలంపియాడ్ సక్సెస్ మీట్ జాతీయ బాలికల దినోత్సవాలను పురస్కరించుకొని ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (అసోసియేట్ విత్ టీఈఎఫ్‌ఏ) లో విజేతలకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే మంచి క్రమ శిక్షణ, అలవాట్లు,, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, ఓటమి చెందినవారు నిరుత్సాహ పడకూడదంటూ థామస్ అల్వా ఎడిసన్ వంటి మేధావుల జీవితం ఓటమితో మొదలై ప్రపంచానికి వెలుగులను నింపే విజయాలను అందుకున్నారని అన్నారు. పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందుతూనే సామాజిక స్పృహతో మేధావులుగా తీర్చిదిద్దబడాలని, ప్రతి విద్యార్థి న్యాయంగా, నీతిగా, నిజాయితీగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయమైన అధికార ఎండి అబ్దుల్ జావిత్ పాష మాట్లాడుతూ.... ఒలంపియాడ్ విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చిన్నతనం నుండే న్యాయసేవాధికారాలను తెలుసుకోవాలంటూ ప్రతి వ్యక్తి చట్టాలకు లోబడి ప్రవర్తించాలని, పేద వ్యక్తికి కూడా న్యాయం అందించడానికి బాలికలు, స్త్రీలకు న్యాయసేవ చేయడానికి ఉచిత న్యాయసేవ సంస్థలు ఉన్నాయంటూ లోక్‌అధాలత్ వంటి వాటితో సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, ఐవోబి డైరెక్టర్ ఎ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి యండి అబ్దుల్ జావీద్‌పాషా, లీగల్ సెల్ అథార్టీ




## మేయర్ నీరజకు జన్మదిన శుభాకాంక్షలు

### మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త,జనవరి 24**



ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పుట్టినరోజు సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం వీడీఓస్ కాలనీలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నగర మేయర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 24, ప్రభాతవార్త :**



ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జన్మదిన సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం నందు వారి జన్మదిన వేడుకలు శాలువాతో సత్కరించి పూలబోకేలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, కార్పొరేటర్లు, సుడా డైరెక్టర్లు సహాయ కమిషనర్ మల్లీశ్వరి, మేనేజర్ విజయానంద్, ఈఈ కృష్ణలాల్, డిఈ రంగారావు, స్వరూపరాణి, నవ్యజ్యోతి, ఏసీపీ వసుంధర, రెవిన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజులు కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బంది, కాంట్రాక్ట్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు పీడీఎస్‌యు వినతి

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 24, ప్రభాతవార్త :** పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఉన్న కార్పొరేట్ స్కూల్స్ శ్రీ చైతన్య నారాయణ, న్యూవిజన్, ఎస్ఆర్ విద్యా సంస్థలు, రెజోనెన్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హార్వెస్ట్ ఇతర ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్ మాట్లాడుతూ... ఖమ్మం నగరంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు అధికంగా రూ. 30వేల నుండి లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న



తెలంగాణ ముఖ్యమంత్రి ఏమి పట్టించుకోకుండా విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టింపుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకి అనుమతులు ఇస్తున్నారని, ఖమ్మం నగరంలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి, ఆర్యే సాగర్, రవికిరణ్ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ :ఎమ్మెల్యే

**వైరా, జనవరి24,ప్రభాతవార్త:** దేవుడు ఉన్నాడో లేదో తెలియదు కాని తెలంగాణ ప్రజలకు మాత్రం కెసిఆర్ దేవుడు అని వైరా శాసనసభ్యులు రాములునాయక్ అన్నారు. వైరా మండలం గరికపాడు గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్‌ఎఫ్ 39 చెక్కులకు గాను రూ.11.56లక్షలు లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ సృష్టిలో ఎంతోమంది పుడతారని, పోతుంటారు కాని అలాంటి వారే చరిత్రలో మిగిలిపోతారని చరిత్ర ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో ఉండే నాయకుడు కెసిఆర్ మాత్రమేనని, పొగడ్తలతో ముంచెత్తారు. మధ్యవర్తిత్వం బ్రోకర్ ప్రమేయం లేకుండా ప్రభుత్వ నేరుగా చెక్కులను చేస్తుందని అన్నారు. మరల అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, వైరా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్‌రావు, వైరా పట్టణ అధ్యక్షులు, దార్న శేఖర్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపిపి వేల్పుల పావని, వైరా మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జనవరి 24, ప్రభాతవార్త :** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో పచ్చదనం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భవన సముదాయం ఆవరణంలో 3ఎకరాల స్థలంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 3వేల మొక్కలు ఇట్టి వనంలో నాటుతున్నట్లు ఆయన అన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ భవన సముదాయంలోని ట్రెజర్ స్ట్రాంగ్ రూం, కలెక్టరేట్ రికార్డు రూంలను సందర్శించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. సముదాయంలో అధికారులు, సిబ్బంది, వాహనాల పార్కింగ్ పై సూచనలు చేశారు. పార్కింగ్ నో పార్కింగ్ సైన్ బోర్డులు



ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మున్సిపాలిటీ కమీషనర్ ఆదర్శ్ సురబి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డీఆర్డీవో విద్యాచందన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలి

**- పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు**

*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24 :*

రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడోయాత్రకు సంఘీభావంగా ఫిబ్రవరి 6వ తేదీ నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న హాత్ సే హాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తిలు అన్నారు. మంగళవారం మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఆపార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి రేవంత్‌రెడ్డి యాత్రలో పాల్గొనాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నియంతపాలన, రాజరికపాలన పోయి ప్రజాపాలన రావాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అన్నివర్గాల పక్షాన కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటూ వారి కోసం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌ఖాన్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, గొడిశాల రామనాధం, బర్ల నాగమణి, కొమరం కాంతారావు, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్‌గాంధీ, వరలక్ష్మీ, సంపత్, శివ, శ్రీను, రాధ,సోషల్‌మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## మణుగూరులో వాహనతనిఖీలు నిర్వహించిన ఎంవీఐ తిరుపతిరావు

*మణుగూరు క్రైమ్,జనవరి 24 ప్రభాతవార్త:*



మణుగూరు మండల కేంద్రంలో ఎంవీఐ తిరుపతిరావు మంగళవారం వాహనతనిఖీలు నిర్వహించారు. అధికలోడుతో వెళుతున్న రెండు బొగ్గు లారీలను, ఒక మట్టిలోడు లారీని సీజ్‌చేసి జరిమాన విధించి నట్లు ఆర్టీవో అధికారులు తెలిపారు.

## ఈ నెల 26న నవగ్రహ విగ్రహప్రతిష్ట మహోత్సవం

*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24 :*

ఈ నెల 26న మణుగూరు మండల కేంద్రంలోని అశోక్‌నగర్ నందు శ్రీభవానీశంకర దేవాలయంలో నవగ్రహ, కాలభైరవ, కూర్మ విగ్రహప్రతిష్ట మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంగళవారం ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు. పురోహితులు విస్సా వజ్జుల శేషగిరిశర్మ, శశిశర్మల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా ప్రతిష్టా మహోత్స వం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు కోరారు.

## కంటివెలుగును పరిశీలించిన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పర్శియానాయక్

*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24:*



మణుగూరు మున్సి పాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న 2వ దఫా కంటివెలుగు కార్యక్రమాన్ని కంటివెలుగు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పర్షియా నాయక్ మంగళవారం పరిశీలించారు. ఆయన మణుగూరు పట్టణంలోని పైలెట్‌కాలనీ ప్రైమరీస్కూల్‌ను సందర్శించి కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. 18సంవత్స రాలు పైబడినవారందరినీ క్యాంపు తరలించి కంటిపరీక్షలు నిర్వహించాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఖచ్చితంగా టీమ్‌సభ్యులు సమయపాలన పాటించాలని, క్యాంప్ షెడ్యూట్ ప్రకారం ఆశాకార్యకర్తలు ప్రజలను క్యాంపుకు తరలించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, డాక్టరన దినేష్, నేత్రవైద్యాధికారి సంజీవరావు, సీహెచ్‌వో వెంకన్న, సూపర్వైజర్ దయామణి, దివ్య, శీమా, రామ్‌ప్రసాద్, కుమారి, పార్వతి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రభుత్వవిప్ రేగా

*అశ్వాపురం,జనవరి24,ప్రభాతవార్త.*



ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మండలంలో నేడు (బుధవారం)పలు అభివృద్ధి పనుల ను ప్రారంభించనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు కోడి అమరేందర్ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.పార్టీ ప్రజాప్రతినిదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## డ్రైవర్‌వృత్తి అత్యంత చాకచక్యమైంది

*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24:*



అత్యంత చాకచక్యంగా చేయాల్సి న విధి డ్రైవర్ వృత్తి అని మణుగూరు ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ ఎన్.సత్యనారాయణ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కొన్ని ప్రమాదకర సంఘటనల్లో డ్రైవర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇతరుల ప్రాణాలు కాపాడతారని ఆయన కొనియాడారు. తొలుత డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లకు గులాబీ పూలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్(మెకానికల్) జేవీఎస్.మూర్తి, డీఐ పీవీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల ఆత్మరక్షణకోసం కరాటే శిక్షణా తరగతులు

*అశ్వాపురం,జనవరి24,ప్రభాతవార్త.*



జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినులకు ఆత్మరక్షణ కోసం నేటినుండి ఫిబ్రవరి 23వరకు కరాటే శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. అందులో భాగంగా మండలంలోని మిట్టగూడెం, అశ్వాపురం, సీతారామపురం, మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కరాటే మాస్టర్ మురుగన్ తెలిపారు.మంగళవారం మల్లెలమడుగు పాఠశాలలో సర్పంచ్ కోడి క్రిష్ణవేణి కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు, ఆత్మరక్షణకు ఉపయోగపడే కరాటేలో తర్ఫీదు పొందాలన్నారు. ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, పిఇటి వేదకుమారి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

*మణుగూరు రూరల్,జనవరి 24 ప్రభాతవార్త:*

బిసిల కుల గణన చేపట్టి బీసిల రిజర్వేషన్లు 27శాతం నుండి 52శాతంకు పెంచాలని మణుగూరు అంబేద్కర్ సెంటర్ కూడలిలో బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇంచార్జ్ అల్లెం కోటి తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు భాగవంతుల సతీష్ యాదవ్,నాయకులు ఇర్పా రవి కుమార్, అల్లెం కోటి, ఆదిలక్ష్మీ, అరుణ, మౌనిక,కృష్ణ,పాకా వెంకటేశ్వర్లు, శివకుమార్, రంగబాబు,కరుణాకర్,బియస్పి నాయకులు నల్లగట్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ**

*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24 :*



మణుగూరు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్రసమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మంగళవారం ఎక్స్‌ప్లోజివ్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరవధికసమ్మె నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే నిరసన ఆందోళన నిర్వహించామన్నారు. మేనేజ్మెంట్ తమ మొండివైఖరి వీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్, అక్కి నర్సి ంహారావు, ఎస్కే.సర్వర్, సోందె కుటుంబరావు, మంగి వీరయ్య, ఎర్రయ్య, యాకయ్య, బుచ్చి రాములు, అశోక్, బాబూరావు, నర్సి ంహారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటలో దొంగతనాల నివారణకు ప్రత్యేక సమావేశం

*అశ్వాపురం,జనవరి24,ప్రభాతవార్త.*

మొండికుంటలో జరుగుతున్న వరుసదొంగతనాల నేపథ్యంలో స్పందించిన పంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు మంగళవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సోమవారం రాత్రి 8.30గంటలకే మొండికుంట బొడ్రాయి సమీపంలో తునికేసి లక్ష్మమ్మ(60)తన ఇంటికి వెళ్తుండగా ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి,సినీ ఫక్కీలో ఆమెను బెదిరించి,మెడలోవున్న మూడున్నర తులాల బంగారం గొలుసును లాక్కెళ్ళడంతో ఉలిక్కిపడ్డ గ్రామస్తులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్సై సముద్రాల జితేందర్ మాట్లాడుతూ ఈజీ మనీకి,అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ కొంతమంది యువకులు ప్రజలను మోసంచేస్తూ దొంగతనాలకు పాల్పడు తున్నారని, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరించిన ట్లయితే వెంటనే 100కాల్ చేయాలని,ప్రతిరోజు రాత్రివేళలో పెట్రోలింగ్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేం దుకు పలువురు సుముఖత వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు,ముస్కు శ్రీనివాసరెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, పాటి మన్మధరెడ్డి,గ్రామప్రజలు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# ఇల్లెందు ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం

ఇల్లెందు, ప్రభాతవార్త :

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఇల్లెందు ఏరియాలోని సింగరేణి సంస్థలో ఉత్తమ నిధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి, ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ ఉద్యోగి పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులకు జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అభినందించారు. ఏరియా ఉత్తమ అధికారిగా ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సీహెచ్ రాజశేఖర్, ఉత్తమ సింగరేణియన్‌గా కోయగూడెం ఉపరితలగని హెడ్ ఓవర్‌మెన్ ఆర్.అశోక్‌కుమార్‌లు ఎంపికయ్యారు. వీరికి కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడులలో సన్మానం చేయనున్నట్లు వెళ్లడించారు. ఉత్తమ ఉద్యోగిగా


సీహెచ్ రాజశేఖర్


ఆర్.అశోక్‌కుమార్


బండి రాము


జి.రామారావు


అబ్దుల్ కుదుస్


బి.బావుసింగ్

ఓసీలో పనిచేసే ఫోర్‌మెన్ ఇన్‌చార్జి బండి రాము, ఉత్తమ ఉద్యోగిగా ఇపి ఆపరేటర్ జి.రామారావు, ఉత్తమ ఉద్యోగిగా కేవోసీ-2లో ఇపి ఆపరేటర్‌గా పనిచేసే ఎస్‌కె అబ్దుల్ ఖుద్దూస్, ఉత్తమ ఉద్యోగిగా కేవోసీలో పనిచేసే జనరల్ మజ్దూర్ జి.బావుసింగ్‌లు ఎంపిక య్యారు. ఉత్తమ ఉద్యోగి పురస్కారా లకు ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జీఎం చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు. ఉద్యోగులందరూ వారి కుటుంబ సభ్యులతో గణతంత్ర వేడుకలకు జో ే హాజరు కావాలని యాజమాన్యం కోరింది.

# ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగ దారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అధిక భారం మోపుతున్న ఏసీడీ చార్జీలను తక్షణమై రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ టేకులపల్లి మండల ఎస్టీ సెల్ అద్యక్షుడు బానోత్ సరిలాల్ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖ గత సంవత్సరం అధజక లోడు పేరుతో వేల రూపాయలు వసూలు చేసిందని, మళ్లీ ఇప్పుడు అడిషనల్ కన్స్యూమర్ డెవలప్‌మెంట్ చార్జెస్ (ఏసిడి) పేరుతో విద్యుత్ వినియోగ దారులపై భారాలు మోపడం సరైంది కాదన్నారు. డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు విద్యుత్ నియంత్రణ మండలి ఇస్తున్న మితిమీరిన స్వేచ్ఛ ఫలితంగా విద్యుత్ వినియోగదారులపై భారాలు అధికమవుతున్నాయని, విద్యుత్ ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే ఇటువంటి చర్యలకు పాల్పడుతన్నారని విమర్శించారు. విద్యుత్ మీటర్లు ఇచ్చేటప్పుడే బ్యాంకులో, మీసేవలో వేల రూపాయలు చలానాలు వసూలు చేస్తూ మళ్లీ ఇప్పుడు కన్స్యూమర్ దగ్గర అదనంగా వసూలు చేయడం దారుణమని అనానరు. వినియోగదారులకు వాడుక, బిల్లు కంటే ఏసీడీ బిల్లు మూడు రెట్లు అదనంగా వస్తుందని, ఇది ఏ పద్దతుల్లో వసూలు చేస్తున్నారో కూడా వినియోగదారులకు సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ అధిక బిల్లుల వలన పేద ,మధ్యతరగతి ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురిఅవుతనానరని పేర్కొన్నారు. తక్షణమే విద్యుత్ వినియోదారులపై ఏసీడీ పేరుతో వేస్తున్న అదనపు భారాలను రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# హచ్చు మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:

నా భర్త బదావత్ హచ్చు మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని భార్య బదావత్ హచ్చి అన్నారు. మంగళవారం టేకులపల్లిలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మృతుని భార్య బదావత్ హచ్చి, మృతుని కుమార్తె , మృతుని సోదరి,మేనల్లుడు ప్రతాప్‌లు హచ్చు చావుకుకి కారకులైన వారిణి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండలంలోని మద్రాస్‌తండా గ్రామానికి చెందిన బదావత్ హచ్చు సోమవారం పురుగు మందు తాగి కొత్తగూడెం వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుమారుడు ఓ మైనర్ బాలికను ప్రేమ వ్యవహారంతో తీసుకువెళ్లాడని, ఈక్రమంలో పోలీస్ కేసు నమోదు చేసిన పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని, తప్పు చేసిన కుమారునిపై కేసు నమోదు చేసిన రిమాండ్‌కు పంపకుండా తల్లిదండ్రులతోపాటూ అల్లుడు పైన కూడా కేసు నమోదు చేశారని కొడుకు ఒక్కరిపైనే కేసు నమోదు చేసి మిగిలిన వారిని కేసు నుంచి తొలగించడానికి 30వేల రూపాయలను అడిగారని వారు ఆరోపించారు. కూలీ పనులు చేసుకునే తాము ఇంత ఇంత డబ్బు కట్టె పరిస్థితి లేక ఇంటి వచ్చి మనస్థాపానికి గురై కొడుకు భార్య అల్లుడు తనపై కేసు పెట్టి జైలుకు పంపితే కుటుంబమంతా అన్యాయం అయిపోతుందని మనస్థాపానికి గురై పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.



# ఇల్లెందులో ఘనంగా పరిటాల రవి వర్ధంతి

ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ మంత్రి దివంగత నేత పరిటాల రవి 18వ వర్ధంతిని ఇల్లెందు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిటాల రవి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, చందావత్ రమేష్‌బాబులు మాటాల్డఉతూ పరిటాల రవి తెలుగుదేశం పార్టీలో ఒక ముఖ్య భూమిక పోషించారని, మంత్రిగా చేసిన శాఖలకు వన్నె తెచ్చారని ఆయన పార్టీకి తీరని లోటని గత 18 ఏళ్లుగా మన మద్యలో లేకున్నా వారిని స్మరించుకుంటున్నామంటే ప్రజా జీవితంలో ఎంత చెరగని ముద్ర వేశారనేది తెలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని, పరిటాల రవి తనయుడు పరిటాల శ్రీరామ్ గెలుస్తాడన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి వచ్చిన క్యాలెండర్లను నాయకులు ఆవిష్కరించి పంచారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్ తివారి, అయ్యోరి నాగరాజు, ఉప్పునూతల రాజు, ప్రసాద్‌గౌడ్, చందా నర్సింహా, చెలిమల బాబు, నూక వెంకటేశ్వర్లు, మాటేల రత్నాకర్, రసమల వెంకటేశ్వర్లు, కంది రవి, సిందు రవి, ముత్యాల రమేష్, సీహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.







# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:





రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోయగూడెం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. మల్లయ్య మంగళవారం అన్నారు. కోయగూడెం ఉపరితల గనిలోని అధికారులు,కార్మికులు, సూపర్‌వైజర్లకు ఉత్పత్తిలో రక్షణ పరంగా ప్రతి ఉద్యోగి తీసుకోవాల్సి జాగ్రతలను వివరించారు. ప్రతి ఉద్యోగి ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ప్రమాదాలు కలుగకుండా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ సౌరబ్‌సుమన్, డిప్యూటి మేనేజర్ బ్రహ్మం, రవికుమార్, ఇంజనీర్ నాగశేషు, ఆశోక్, ఫీట్ సెక్రటరి ఆర్.ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల రుణాలను రద్దు చేయాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :

మహిళా స్వయం సాధికారతే లక్ష్యంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పొదుపు సంఘాలు కేసీఆర్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, గత ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలు ఇచ్చిందని, తాము వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపిన కేసీఆర్ ప్రభుత్వం మాట ఇచ్చి ఇప్పుడు ఆ ఊసు ఎత్తడం లేదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. మంగళవారం ఇల్లెందులోని న్యూడెమోక్రసీ కార్యాయలంలో పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమ అధ్యక్షతన సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, పీవోడబ్ల్యూ, ఇఫ్టూ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇల్లెందు, టేకులపల్లి ఐకేపీ వీవో లీడర్ల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పొదుపు సంఘాలన్నింటికీ రూ.20 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని, అభయహస్తం పించన్ పథకం పునరుద్దరించాలని, జనశ్రీ, ఆమాద్మీ బీమా యోజన పథకాలను కొనసాగించాలని, శ్రీనిధి మహిళా బ్యాంకులను గ్రామ పరిధిలోనే ఏర్పాటు చేయాలని మహిళలందరికీ ఉపాధి శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల ఉద్యోగులందరినీ రెగ్యూలర్ చేయాలని, గ్రామ సంఘ సహాయకులకు, బుక్‌కీపర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమైతే ప్రతి సభ్యురాలికి రూ.10 లక్షల రుణం మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఇంకా అనేక రకాల డిమాడ్ల పరిష్కరానికై ఫిబ్రవరి 6న ఇల్లెందులో ప్రదర్శన, వ్యవసాయ మార్కెట్‌లో సభ ఉంటుందని, ఐకేపీ మహిళలందరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మంగ లత, జిల్లా నాయకులు వాంకుడోత్ సరోజిని, కల్తి సుభద్ర, చింత రజిత, కల్తి కోటమ్మ, ఈసాల పాపక్క, వెంకటమ్మ, రాజ్యలక్ష్మి, వీవోల లీడర్లు పాల్గొన్నారు.






## బ్యాంకర్లతో తహశీల్దార్ సమావేశం



దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం మండలంలోని పలు బ్యాంక్ మేనేజర్లతో తహశీల్దార్ స్వామి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని రూ.3.72కోట్ల బకాయిలు ఉన్న నేపథ్యంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా వసూళ్ళకు గాను మండలంలోని ఎస్‌బిఐ, ఎపిజివిబి, యుబిఐ బ్యాంక్ సిబ్బంది, సెర్ప్ సిబ్బందితో తహశీల్దార్ చర్చించారు. అప్పు కట్టని వారి వద్ద నుండి స్థిర, చర ఆస్తులు లేదా చట్ట రీత్యా చర్యలకు నోటీసులు జారీ చేస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.2లక్షల సిఎం సహాయ నిధి చెక్కు

దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి కాబడిన రూ.2లక్షల ఎల్‌ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలోని కొత్తపేట కాలనీకి చెందిన పాలడుగుల రామలక్ష్మణుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మెచ్చా వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2లక్షల విలువ చేసే ఎల్‌ఓసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఇప్పించారు.

## కార్పొరేట్ స్థాయి సంస్థలకు ధీటుగా మైనార్టీ విద్యా సంస్థలు

సత్తుపల్లి, జనవరి 24, ప్రభాతవార్త: ముస్లీం మైనార్టీ కులాలకు చెందిన పిల్లలు ఉన్నత విద్య అభ్యసించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ సంస్థలకు ధీటుగా సత్తుపల్లిలో మైనార్టీ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ కత్తి వెంకట రామయ్య మరియు ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. రఫీలు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో మైనార్టీ పెద్దలకు, సదర్‌లకు, ఇమామ్‌లకు మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రిన్సిపల్ కత్తి వెంకట రామయ్య అధ్యక్షతన వహించగా, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. రఫి హాజరై సత్తుపల్లి పట్టణంలో ముస్లీం మైనార్టీ గురుకుల పాఠశాలను మరియు కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మైనార్టీ విద్యార్థులకు ఉత్తమ విద్యావకాశాలు అందిస్తుందని, కార్పొరేట్ స్థాయి సంస్థలకు తీసి పోకుండా భోజన, వసతి, విద్యాసౌకర్యం కల్పించడం జరుగుతుందని వారు అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రులు ఇటువంటి ప్రభుత్వ గురుకుల పాఠశాల మరియు కళాశాలలను ఎంచుకొని పిల్లల మ నుగడ, వారి అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. అదే విధంగా ప్రారంభంలో ఈ పాఠశాల, కళాశాలలోని విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తాము ఎంతో కృషి చేశామని, పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంలో తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా షేక్ రఫి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జమాతె ఇస్లామిక్ ఇండ్ అధ్యక్షులు ముస్వర్ ఖాన్, ఉపాధ్యక్షులు ఎండి. అమీరుద్దీన్ , కల్లూరు పట్టణ మైనార్టీ ప్రముఖులు సయ్యద్ అలి, అనీఫ్, ఎండి. ఖలీల్, షేక్ బాజి, పరీఫ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను అశ్వారావపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలు ప్రారంభించిన అనంతరం మెచ్చా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కొంతసేపు ఉత్సాహంగా వాలీబాల్ ఆడి వారిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, సర్పంచ్ మొగిలి అంజలి, మండల వెటర్నరీ డాక్టర్ మన్యం రమేష్, అచ్యుతరావు, నాగయ్య, సోడెం గంగరాజు, కట్టం ఎర్రప్ప, వీరాస్వామి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలి



డివిజనల్ మేనేజర్‌కు రైతు సంఘ నాయకుల వినతి

అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త: ఆయిల్‌ఫెడ్ పరిధిలోని పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ నాయకుల ఆధ్వర్యంలో పామాయిల్ డివిజనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం వినతిపత్రం అందజేసిన అనంతరం రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎఫ్‌కోడ్‌లు జాప్యం లేకుండా జారీ చేయాలని, కౌలు రైతులకు అగ్రిమెంట్ ప్రకారం ఎఫ్‌కోడ్‌లు జారీ చేయాలని, నకిలీ ఎఫ్‌కోడ్‌లను తొలగించాలని, ధరణి పాస్‌బుక్‌లో లేని రైతులకు ఆన్‌లైన్ లేదా మాన్యువల్ పహణీ, ఏ ఇతర రికార్డు ఆధారం ఉన్న రాయతీపై మొక్కలు ఇవ్వాలని, ఎకరానికి 60 మొక్కలు ఇవ్వాలని, దెబ్బతిన్న మొక్కలకు రూ.20లకే మొక్కలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, రాంబాబు, వెంకటేశ్వరావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర శ్రీనివాస్‌ను పరామర్శించిన జారె

దమ్మపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దమ్మపేట పాత్రికేయులు, జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర శ్రీనివాస్‌ను పొంగులేటి శ్రీనన్న అభిమాని, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ మంగళవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గంగాదర్ ఆయన కుమార్తె భానవకు గాయాలు కాగా వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సత్యంబాబు, యర్రగొర్ల రాధాకృష్ణ, చామర్తి గోపిశాస్త్రి, సాయిల నరి ఎ, చక్రాల మల్లేశ్వరావు, పసుమర్తి రాఘవులు, పండూరి వీరబాబు, పాత్రికేయ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శం

**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు**

మధిర, జనవరి 24, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని విలాపరవ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో దృష్టిలోపం కంటి సమస్యలు నిర్మూలించే చర్యలలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నదన్నారు. వృద్ధుల గ్రామీణ ప్రాంతాల వారు పేదవారు కంటి సమస్యలపై ఆస్పత్రికి వెళ్ళి చూపించుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతున్నటువంటి వారికి ఎంత సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అండగా ఉండాలని అన్నారు. ప్రజా సంక్షేమం ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలను కార్యక్రమాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, పాల్గొన్నారు.



# శ్రీకోదండ రామాలయం చైర్మన్‌గా మిట్టపల్లి సత్యంబాబు

వైరా, జనవరి24,(ప్రభాతవార్త):
వైరాకు చెందిన ప్రముఖ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వైరా లయన్స్‌క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్ లయన్ మిట్టపల్లి సత్యంబాబు శ్రీకోదండ రామాలయం చైర్మన్‌గా నియమితులయ్యారు. ధర్మకర్తలుగా ఏలూరి వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేశ్, తోట నాగేశ్వరరావు, కొదుమూరి భాగ్యలక్ష్మి, సంగెశెట్టి గోమతి, వాంకుడోతు వీరన్న నియమితులయ్యారు. రామాలయం చైర్మన్‌గా మిట్టపల్లి సత్యంబాబు నియామకం పట్ల పలువురు రాజకీయ నాయకులు, లయన్స్‌క్లబ్ సభ్యులు హర్షం ప్రకటించారు. మిట్టపల్లి సత్యంబాబు మాట్లాడుతూ రామాలయం చైర్మన్‌గా నియమించిన స్థానిక శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. పాలకమండలి ప్రమాణస్వీకారం 28వ తారీఖున రామాలయం ఉంటుందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ చైరనమన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, రైతుబంధ మండల కన్వీనర్ మిట్టపల్లి నాగి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కాపత మురళీకృష్ణ, మెదరమెట్ల శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్‌లు నంబూరి మధు, వుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి,



పెనుగొండ ఉపేంద్రరావు, నూకల ప్రసాదరావు, గజ్జల కృష్ణమూరినత, నూకల శ్రీనివాసరావు, లగడపాటి ప్రభాకర్, వై. బుచ్చిరామారావు, చింతనిప్పు వెంకటయ్య, సభ్యులు షేక్ పాషా, మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, తోటకూర శ్రీకాంత్, నంబూరి రామారావు, శ్రీనివాస రావు, కెవి.సుబ్బారావు, కొత్తా వెంకటేశ్వ రరావు, పులి కృష్ణార్జునరావు, మిట్టపల్లి రమణ, శివ, శ్రీనివాసరావు, వనమా చిన్ని, కొల్లా రాంబాబు, డాక్టర్ కోటయ్య, శ్రీనివాసరెడ్డి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, రంగా రమేష్ పాల్గొన్నారు.

# కస్తూరిబాలో ప్రారంభమైన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

**-విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభం**

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 24
కారేపల్లిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జనవరి 26 రిపబ్లిక్‌డే దినోత్సవం సందర్భంగా మంగళవారం జూనియర్ కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు ప్రారంభించారు. వ్యాసరచన, చిత్రలేఖన, పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి ముఖ్యఅతిథులుగా వచ్చిన ఎం శ్రీదేవి, ఆర్ నాగలక్ష్మీ ప్రత్యేక అధికారి యూన్సీ సౌజన్య బహుమతులను అందజేసారు. అదేవిధంగా ప్రభుత్వం బాలికల కోసం



ప్రవేశపెట్టిన కరాటే ఆత్మ రక్షణ విద్యను జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ యూన్సీ సౌజన్య మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కోంటున్న సమస్యల గురించి పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. ప్రధానంగా బాల్యవివాహాలను నియంత్రించే క్రమంలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ సమాజం విద్యార్థులకు మంచి భవిష్యత్ కల్పించే క్రమంలో తల్లిదండ్రులు బాలికల విద్యకు ప్రోత్సాహం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మీ,నూర్జహాన్, కవిత పాల్గొన్నారు.



# పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-పైపులైను పనులు**

**ప్రారంభించిన జడ్పిటిసి,సర్పంచ్**

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 24
గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీటీసి వాంకుడోతు జగన్, బాగ్యనగర్ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు సింగరేణి మండలం బాగ్యనగర్‌తండా పంచాయతీ పరిదిలోగల సామ్యాతండా వద్ద రూ. 4లక్షల జడ్పినిధులతో ఏర్పాటుచేయనున్న నూతన పైపులైను పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా పలు కుటుంబాలకు నీటి సరఫరా జరగటంలో ఇబ్బందులు పడుతున్న క్రమంలో అదనపు పైపులైను ఏర్పాటుచేసి ఆ కుటుంబాలకు నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ ద్వారా నీటి సరఫరా చేసే



ప్రాంతాలలో అన్ని కుటుంబాలకు సక్రమంగా నీరు సరఫరా జరిగేలా పంచాయతీ చర్యలు తీసుకుంటుందన్నారు. నేడు గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన నిదులతో అబివృద్ది పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పల్లె ప్రకృతివనం రహదారుల పక్కన నాటిన మొక్కలను సంరక్షించే క్రమంలో ప్రతి రోజు వాటర్ టాంక్ ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాలలో అంతర రహదారులు డ్రైన్ల నిర్మాణం పూర్తిచేయాల్సి ఉందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు సురేష్, రాందాసు, బానోతు రాజు, బి రమేష్, బాగ్యనగర తండా గ్రామ కమిటి అధ్యక్షులు సక్రునాయక్, ఇస్లావత్ బన్సీలాల్ పాల్గొన్నారు




## ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్న క్రాంతికుమార్

వైరా, జనవరి24,(ప్రభాతవార్త):




వైరాకి చెందిన ఫొటోగ్రాఫర్ క్రాంతికుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అరకులో జరిగిన నేషనల్ పార్క్ షాపులో గిరిజన సంప్రదాయం జీవన విధానంపై జరిగిన ఫొటోగ్రాఫిలో ఫొటోలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ తీసిన ఫొటో అందరిని ఆకర్షించింది. క్రాంతికుమార్‌కు ఉత్తమ అవార్డును అక్కడ నిర్వాహకులు అందజేశారు.

## రాజ్యసభ సభ్యుడు వద్దిరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బానోతు మదన్‌లాల్

వైరా, జనవరి24,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభం

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 24
గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సూర్యాతండా యుపిఎస్ పాఠశాలలో మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రతి ఏడాది పాఠశాలలో వివిధ క్రీడలకు సంబందించి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు బానోతు మంగీలాల్ తెలిపారు. గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్‌జవాన్ బి సురేష్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతు, మంజుల, రాంబాబు,గ్రామస్తులు పాల్గొన్నారు.




## సుఖ వ్యాధులపై వాలంటీర్లకు శిక్షణ

కల్లూరు, జనవరి 24, (ప్రభాతవార్త)

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వాలంటీర్లకు సీఎల్‌డబ్ల్యూ అనిల్‌కుమార్ మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ యువత హెచ్‌ఐవి, ఎయిడ్స్, ఎస్టీఐ, టిబిలపై అవగాహన కలిగి ఉండాలని, సుఖ వ్యాధుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, అదే విధంగా హెచ్ఐవి సోకిన వారిపై వివక్షత, చిన్నచూపు చూపించకూడదని తెలిపారు.

## కల్లూరులో బాలికల దినోత్సవ వేడుకలు

కల్లూరు, జనవరి 24, (ప్రభాతవార్త)



అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసిడిపిఓ రత్న, సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ బాలికలు భావి జీవితంలో ఎలా రాణించాలి, సమస్యలు ఎదురైతే ఎలా ఎదుర్కోవాలి, విజయపథంలో నడవటానికి కావాల్సినటువంటి మెళకువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను పాఠశాల మహిళా ఉపాధ్యాయులను కుసుమ రోజి, శాంతకుమారి, సుమిత్ర తదితరులు చేపట్టగా ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ నీరు వృధా..

కల్లూరు, జనవరి 24, (ప్రభాతవార్త)



కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్, లోకారం గ్రామాల మధ్యలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి విలువైన మంచినీరు బురద పాలవుతున్నవి. దీంతో తూర్పు లోకవరం గ్రామానికి వారం రోజుల నుంచి మంచినీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో నుండి పొలాల మీదుగా మంచినీరు వాగులపాలవుతుంది. సంబంధిత శాఖల అధికారులకు తెలియపరిచినా స్పందన లేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గత మూడు నెలల నుంచి కార్మికులకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నట్లు వారు సమ్మెలో ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. వేతనాలు అందక అవస్థలు మంచినీరు అందక ఇబ్బందులు పడమర లోకారంలో తూర్పులోకారంలో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలని అధికారులను ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

## పాత పినపాకలో ఉచిత హోమియోపతి మెడికల్ క్యాంప్

తల్లాడ, జనవరి 24, (ప్రభాతవార్త)

వరంగల్ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పాత పినపాక గ్రామ పంచాయితీ, గ్రామ యువత సహకారంతో హైస్కూల్ నందు మంగళవారం ఉచిత హోమియోపతి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమ, డాక్టర్ దీపిక, ఫార్మసిస్ట్ అఖిల, నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు రోగులకు పరీక్షలు చేసి తగిన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లపుట్ట స్వరాజ్యం, ఎంపిటిసి మాధవి, హైస్కూల్ హెచ్ఎం సతీష్, డా. మారేబాబు, గ్రామయూత్ అధ్యక్షులు శశికుమార్, కార్తీక్, నర్సింహా, మహేష్, మురళి, సువర్ణరాజు, దయసాగర్, శివ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దే

### జేవీఆర్ గేట్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రెసిడెంట్ వెంకట్రావు

సత్తుపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త):

సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కార్మికుల హక్కులను సాధించడంలో ముందుండే ఏకైక యూనియన్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో మంగళవారం ఫిట్ సెక్రటరీ జే. శ్రీరామమూర్తి అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 1998లో జాతీయ సంఘాల ద్వారా కోల్పోయిన డిపెండెంట్ ఉద్యోగాలు సీఎం కేసీఆర్ చొరవతో కార్మికులకు ఇప్పించి ఘనత టీబీజీకేఎస్‌దేనని ఆయన అన్నారు. యువ కార్మికులు కంపెనీలో ఎన్నో వేల మంది అపాయింట్‌మెంటన అయి ఉద్యోగులు చేస్తున్నా రని, డిపెండెంట్ కార్మికుల ఉద్యోగ వయస్సు కూడా పెంచి 40 సంవత్సరాల వరకు పెంచే విషయంలో ఒత్తిడి తెస్తామని, మారు పేరు




మీద ఉద్యోగాలు చేస్తున్న వారికి పేర్ల మార్పిడి విషయమై అతి త్వరలో యాజమాన్యంతో ఒప్పిస్తామని, అత్యంత ప్రొడక్షన్ తీస్తున్న జేవీఆర్ ఓసీ ఉద్యోగులకు స్పై డేలు పెంచి ఇచ్చే విధంగా యాజమాన్యంతో పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వెంకట్రావు అన్నారు. ఎన్నికల విషయంలో జాతీయ సంఘాలు నాలుగు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని గతంలో సంతకాలు చేశారని, మరలా వారే కోర్టులలో కేసులు వేశారని, దాని కోసమే ఎన్నికలు ఆలస్యమవుతున్నాయని, మేము ఎ న్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్ధమేనని కార్మికులు టీబీజీకేఎస్ సంఘాన్ని బలపరుస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు 11 వ వేజ్ బోర్డు విషయంలో 19 శాతం పెరుగుదల వల్ల తీవ్రమైన అన్యాయం జరిగిందని, ఇది గత వేజ్ బోర్డులతో పోలిస్తే పెరుగుద శాతం తగ్గించి ఒప్పు కోవడంతో జాతీయ సంఘాలు ఫెల్యూర్ అయ్యాయని ఎండి రజాక్ ఈ సంద ర్భంగా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వెంక ట్రావు ఆధ్వర్యంలో వేరే యూనియన్‌కు చెందినటువంటి వారు సుమారు 20 మంది ఉద్యోగులు టీబీజీకెఎస్ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో 11వ మెన్ కమిటి సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ సెక్రటరీ పూసాన వీరభద్రం, బ్రాంచ్ సెక్రటరీ ఎస్. శ్రీను, నిమ్మల రాజేశ్వరరావు, జీఎం కమిటీ సభ్యులు చెన్నకేశ్వరరావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, రమేష్, గణపనేని శ్రీనివాస్, కిష్టారం ఫిట్ సెక్రటరీ జి. మురళి, సెక్రటరీ ఉపేంద్రాచారి, కోఁడా వెంకటేశ్వర్లు, సందీప్, క్రాంతి, షిఫ్ట్ ఇంచార్జి మురళీ, కోటేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, చింతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంతో కలిసి నూతన సచివాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త):



రాష్ట్ర రాజధాని హైదరాబాదులో సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని సీఎం కేసీఆర్‌తో పాటు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మాత్యులు వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పరిశీలించారు. గతంలో కొనసాగుతున్న సచివాలయం శిథిలావస్థకు చేరడంతో నూతనంగా ఈ సెక్రటరీ భవనాన్ని అధునాతన హంగులతో నిర్మాణాన్ని నిర్మించడం జరిగింది. ఈ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ భవనంగా నామకరణం చేయడం జరిగింది. నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ఈ భవనాన్ని ఫిబ్రవరి 17 న ఉదయం 11.30, 12 గం. మధ్యలో సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించడానికి ముహుర్తం ఆర్ అండ్ బి శాఖ మంత్రి వై. ప్రశాంత్ రెడ్డి ప్రకటించడం జరిగింది.

## కంటి వెలుగులో 301 మందికి కంటి పరీక్షలు

### - 51 మందికి కంటి అద్దాలు పంపిణి

తల్లాడ, జనవరి 24, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని పినపాక, బిల్లుపాడు గ్రామాలలో మంగళవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 301 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, వీరిలో 51 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహార్ మాట్లాడుతూ వ్యవసాయ పనులు, పంట పొలాలకు రసాయనిక మందులు పిచికారి చేసేవారు తప్పకుండా కంటి అద్దాలు ధరించాలని తెలిపారు. పినపాకలో కంటి వైద్యశిబిరాన్ని ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రితూజా, డాక్టర్ శ్రీనివాస్, సీహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, ఎఎన్ఎంలు శారద, అరుణిమ, శ్రావణ సంధ్య, ఆదిలక్ష్మి, సుజాత, పంచాయితీ కార్యదర్శులు సుధీర్, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతులకు సన్మానం

తల్లాడ, జనవరి 24, (ప్రభాతవార్త)



తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కుర్నవల్లి ఎస్.ఎన్.ఆర్ గార్డెన్‌లో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతులు శీలం వెంకటేశ్వరరెడ్డి, యరమల రవీంద్రారెడ్డి, అయిలూరి లక్ష్మారెడ్డిలను మంగళవారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శనరావు, నున్నా నాగేశ్వరరావు, తాతా భాస్కరరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్ట నష్టాలు ఎదురైనా, ఎటువంటి రసాయనిక ఎరువులు వాడకుండా ఆహార పదార్థాలు ఉత్పత్తి చేయడం అభినందనీయం అన్నారు. గ్రహీతలు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలే లక్ష్యంతో రైతులందరూ సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి రసాయనాలు లేని ఆహార పదార్థాలు పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని, గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కుర్నవల్లి రైతు సంఘం నాయకులు కట్టా దరగయ్య, ఐలూరి కోటారెడ్డి, ఐలూరి వెంకట శేషారెడ్డి, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరి వెంకట చలపతిరెడ్డి, గుర్రాల గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలో పక్షోత్సవాలు

### ఓసీ మేనేజర్ వెంకటేశ్వరరావు

సత్తుపల్లి, జనవరి 24, (ప్రభాతవార్త):



బొగ్గు గనుల చట్టం మరియు నిబంధనలపై కార్మికులకు, ఉద్యోగులకు ఓసీ మేనేజర్ వెంకటేశ్వరరావు మంగళవారం అవగా హన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ 2017 ప్రకారం పని స్థలంలో ఉద్యోగుల యొక్క వ్యక్తిగత భద్రత మరియు బాధ్యతల గురించి బొగ్గు గనుల చట్టం మరియు నిబంధనల ప్రకారంఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు ఓసీలో పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గనిలో పనిచేసే వ్యక్తికి పని భద్రత, బాధ్యతలపై వగాహన కల్పించే విధంగా ఈ పక్షోత్సవాలను నిర్వహింపకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంధత్వ రహిత తెలంగాణకు కంటి వెలుగు

## ఎంపీడీవో బోడ మంగీలాల్

*తిరుమలాయపాలెం, జనవరి 24, ప్రభాతవార్త :*

నివారించదగిన అంధత్వం లేఇన తెలంగాన కోసం కంటి వెలుగు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారని ఎంపీపీ బోడా మంగీలాలన మంగళవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రజలందరికి సార్వత్రిక కన్ను పరీక్షలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిలో భాగంగా ఖర్చులు లేకుండా ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడంతో పాటు శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. కంటి వెలుగు



పథకం దేశానికే ఆదర్శమని, ఇప్పటికే జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ లక్ష్య సాధన దిశగా శ్రమించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, వైద్యాధికారి రామారావు, కొమ్ము శ్రీను, కార్యదర్శి సునీత, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాగం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. రామదాసు ధ్యాన మందిరం ఆవరణ, పరిసరాలలో శామియాన పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. మందిరంలోని శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహమూర్తులతో పాటు శ్రీభక్తరామదాసు విగ్రహమూర్తులను



అందంగా ముస్తాబు చేస్తున్నారు. భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు అవసరమైన వాటితో పాటు ముగ్గురు అర్చకులను, ప్రసాదాలను భద్రాద్రి దేవస్థాన ం వారు ఇక్కడికి పంపించనున్నారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 8గంటలకు గోపూజ, శ్రీసీతారామచంద్ర స్వామి అభిషేకములు, ఉదయం గంటలు 8-30 నిమిషాలకు నగర సంకీర్తన, శ్రీభక్తరామదాసు కాంస్య విగ్రహంకు వేదపండితులతో అభిషేకములు, పూజలు, ఉదయం 10గంటలకు శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవముల ప్రారంభోత్సవ సభ జరుగుతుంది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, స్థానిక పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, ఎక్సైజ్, యువజన, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తుశాఖా మాత్యులు వి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపిలు నామా నాగేశ్వరరావు, బండి పార్ధసారధి, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్, కరీంనగర్ జిల్లా కలక్టర్ ఆర్.వి.కర్ణన్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, భద్రాది శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి బి.శివాజి, సిఎం కార్యాలయ పౌరసంబంధాలశాఖ అధికారి వనం జ్వాలా నర్సింహరావు, సిఎం కార్యాలయం ఓఎస్‌డి దేశపతి శ్రీనివాసు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధుసూదన్, స్థానిక ప్రజా ప్రతినిధులు హజరౌతారని నిర్వాహకులు తెలిపారు.

# ఫోటో,వీడియోగ్రాఫర్‌ల ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*



ఇటీవల ఇల్లందు సమీపం లోని కోటిలింగాల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్‌ల ఆకస్మిక మృతికి సంతాపంగా మంగళవారం రాత్రి నేలకొండపల్లి నందు మండల ఫోటో, వీడియోగ్రాఫర్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో, వీడియోగ్రాఫర్‌లు క్రొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మృతులకు సంతాపంగా వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, కోశాధికారి వల్లాల ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, సభ్యులు కొత్తకొండ వెంకట్, రామగిరి రవి, మౌలానా, నాగరాజు, ఉదయ్, జనార్ధన్‌రావు, జెర్రిపోతుల అంజనీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురంలో మంగళవారం జరిగిన దండగల శ్రావణి పుష్పలంకరణ వేడుకల్లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దిండిగల శబరినాథ్, మండల మహిళా అధ్యక్షులు దారావత్ అనురాధ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జన్నారపు లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల వీరబాబులు పాల్గొని ఆశీర్వదించారు.

# బాలికల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

సమాజంలో బాలికల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బాలికా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ బాలబాలికలు ఇద్దరు సమానమేనని ప్రతి ఒక్కరు భావించాలని ఆమె చెప్పారు. బాలికల విద్య, ఆరోగ్యం పట్ల సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ మాధవి, అధ్యాపకులు అనిత, కోటమ్మ, జానకిరామారావు, శ్రీనివాస్, ఆర్.వెంకటరాజం, ఎస్ఎం రఫీ, కోటేశ్వరరావు, వాణీ, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.







# విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో చెప్పండి

*ముదిగొండ,జనవరి 24, ప్రభాతవార్త :*



ముదిగొండ మండలానికి చెందిన వివిద గ్రామాల రైతులు కరెంటు కోతలతో పడరాని పాటులు పడుతున్నట్లు వెంకటాపురం ముదిగొండ గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం ముదిగొండ సబ్ స్టేషన్ వద్ద వారి నిరసన వ్యక్తం చేశారు. కరెంట్ రోజుకి 10సార్లు పోవడమే కాక ఎప్పుడు వస్తుందో... ఎప్పుడో పోతుందో తెలియక రాత్రింబవళ్ళు పొలాలల్లోని బావులు చుట్టూ మోటార్లు చుట్టూ తిరుగుతున్నామని తిరిగిన కరెంటు రాకపోవడంతో చేతికొచ్చిన పంటలు నీళ్ళు లేక ఎండిపోతున్నాయని వారు తెలిపారు. అనంతరం రైతులు వారి సమస్యలను పరిష్కరించాలని ఏఈ శ్రీనివాస్‌రావుకి వినతిపత్రం అందజేశారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

## ఏఐపికెఎంఎస్ ధర్నా

*తిరుమలాయపాలెం,జనవరి 24, ప్రభాతవార్త :*



వ్యవసాయ కార్మికులకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేసి అమలు చేయాలని, సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం మంగళవారం డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ డి పుల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం మాట్లాడుతూ.... ఇంటి స్థలం లేనివారికి 120గజాలు స్థలం ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ. 600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నామ అప్పారావు, రమేషన, సోమనపల్లి వెంకటేశ్వర్లు, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తరామదాసుకు పట్టువస్త్రాలను సమర్పించిన పదవతరం వారసుడు

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరుగనున్న శ్రీభక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం నందు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, నాగలక్ష్మీ దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ పట్టు వస్త్రాలను వారు భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్‌కు అందచేసారు. నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ముదిగొండ ఎంపిపి సామినేని హరిప్రసాదు, ఏఎంసి మాజీ డైరక్టర్ బంక మల్లయ్య, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీవరప్రసాదు, పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదిముబరక్ చెక్కులు పంపిణీ : మంత్రి పువ్వాడ

**92చెక్కులకు గాను రూ. 92లక్షలు విలువైన చెక్కులు పంపిణీ**

**నేటి వరకు 5964 చెక్కులకు గాను రూ. 71.12కోట్లు విలువైన చెక్కులు పంపిణీ**



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 24, ప్రభాతవార్త :*
ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను లబ్దిదారులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వీడీయోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో స్వయంగా పంపిణీ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ 83, రఘునాథపాలెం మండలంలో 9, మొత్తం 92చెక్కులకు గాను రూ. 92లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం ద్వారా నేటి వరకు 5964 చెక్కులకు గాను రూ. 71.12కోట్లు విలువైన చెక్కులను అందజేయడం గర్వంగా ఉందన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## బ్రహ్మకుమారి పద్మజకు బీఐఏ అవార్డు

*పాల్వంచ, జనవరి 24 - ప్రభాతవార్త:*
పాల్వంచశాఖ బ్రహ్మకుమారీ పద్మజకు బీఐఏ బిల్డ్ ఇండియా అచీవ్‌మెంట్ అత్యున్నత ప్రతిభ అవార్డు దక్కింది. దేశంలో టాప్ 50లో పాల్వంచ శాఖకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ ఆమెను అభినందించారు. గత 33 సంవత్సరాలుగా ఆమె చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపుగా ఎంతో మందికి రాజయోగ మెడిటేషన్ ద్వారా ప్రశాంతమైన జీవితాన్ని ఎలా గడించాలనే మెళకువలు నేర్పుతున్నారు. ఆమె సేవలను గుర్తించి బిల్డ్ ఇండియా అచీవ్‌మెంట్ జైపూర్ రాజస్తాన్ సంస్థ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుండాలని వివిధ రంగాల్లో ఎంతో కష్టపడుతూ సామాజిక, మానసిక,ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న వారిని సన్మానిస్తుందని అన్నారు.



## మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

**- ఈనెల 26న ఘనసన్మానం**



*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24:*
బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకితభావంతో పనిచేసిన 2022 సంవత్సరానికి మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా 8మంది ఎంపికైనట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ మంగళవారం తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోతనసవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో అత్యుత్తమ కార్మికులను ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అవార్డులతో సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా బోనగిరి నాగేశ్వరరావు(వెల్డర్, కేసీహెచ్‌పీ), కె.శ్రీనివాసరావు(జనరల్‌మజ్దూర్, కేసీహెచ్‌పీ), పూజారి శ్రీనివాసరావు (బంకర్‌చైన్ మజ్దూర్, మణుగూరుఓసీ), కృష్ణకుమార్ కళ్యాణం (వెల్డర్, పీకేఓసీ-2), మహబూబ్ షేక్ (ఈపీ ఆపరేటర్, పీకేఓసీ-2), ఎం.ఆంజనేయులు (సర్వేయర్, పీకేఓసీ-2), ఎం.శ్రీనివాసరావు (ఫిట్టర్, ఏరియా వర్క్‌షాప్), జరుపుల చంద్రు(అసిస్టెంట్ సూరింటెండెంటన, పర్సనల్ విభాగం)లు ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**- అత్యుత్తమ అధికారిగా డి.శ్రీనివాసరావు**

మణుగూరుఏరియా అత్యుత్తమ అధికారిగా పీకేఓసీ-4 అడిషనల్ మేనేజర్‌గా పనిచేసే దేవసాని శ్రీనివాసరావు ఎంపికయ్యారు. మణుగూరు ఏరియా బెస్ట్‌సింగరేణియన్‌గా పీకేఓసీ-2లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేసే జి.ససేంద్రకురూప్ ఎంపికయ్యారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సంస్థ సీఅండ్ఎంపీ ఎన్.శ్రీధర్ ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.

## బాలికల సంరక్షణ కోసం పాటుపడాలి

*కొత్తగూడెం లీగల్, జనవరి 24 - ప్రభాతవార్త:*
జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం జనవరి 24న నిర్వహించడం జరుగుతుందని, మంగళవారం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భానుమతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారని అన్నారు. ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా ప్రభుత్వం నేషనల్ గర్ల్స్‌డెవలప్‌మెంట్ మిషన్ పేరుతో ఒక కార్యక్రమం రూపొందించిందని అన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి, బాలిక శిశువు గురించి అసమానత్వం విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, సీనియర్ న్యాయవాదులు కటికం పుల్లయ్య, లక్కినేని సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, మెండు రాజమల్లు, ఎండీ సాధిక్‌పాషా, మునిగడప వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం సాయిసుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ వినీత్**



*కొత్తగూడెం క్రైం, జనవరి 24 - ప్రభాతవార్త:*
పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు., జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేటప్టాలని, పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఆయన చర్చించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలను ఇతర శాఖల అధికారులతో సంప్రదించి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి కన్విక్షన్ రేటును పెంచాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిరంతరం ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, సీఐ ఉపేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వన దేవతలకు ప్రత్యేక పూజలు

**- మణుగూరులో మినీమేడారం ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వవిప్ రేగా**



*మణుగూరు,ప్రభాతవార్త, జనవరి24:*
మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామం నందు వచ్చేనెల 1వ తేదీ నుంచి 4వరకు జరగనున్న శ్రీసమ్మక్క-సారలమ్మ మినీమేడారం జాతర ఏర్పాట్లను మంగళవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరిశీలించి జాతర పరిసర ప్రాంతాలతో పాటు భక్తుల కోసం అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. తొలుత మినీమేడారం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటుచేసి జాతీయ రాజకీయాల్లోకి వెలుతున్న సీఎం కేసీఆర్‌కు తల్లుల దీవెనలు ఉండాలని, ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఏరియా సింగరేణి అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సర్పంచ్ రజిత, రమాదేవి, రమా, షబాన, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

